ప్రజాశక్తి
శనివారం 13 ఏప్రిల్ 2024
8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



పకడ్బందీగా ఈవీఎం ర్యాండమైజేషన్

జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : శాస్త్రీయంగా పకడ్బందీ ప్రణాళికతో తొలి విడత ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహించిన తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి హాజరయ్యారు. తొలుత కలెక్టర్ డిల్లీరావు.. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎన్నికల నిర్వహణలో భాగమైన ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. తిరువూరు నియోజకవర్గంలో 234 పోలింగ్ స్టేషన్లు, విజయవాడ పశ్చిమలో 253, విజయవాడ సెంట్రల్‌లో 257 పోలింగ్ స్టేషన్లతో పాటు 10 ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్లు, మైలవరంలో 295 పోలింగ్ స్టేషన్లతో పాటు ఒక ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్, నందిగామలో 222, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 222 పోలింగ్ స్టేషన్లు మొత్తం 1,792 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. అదే విధంగా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి 2,151 కంట్రోల్ యూనిట్లు, 2,151 బ్యాలెట్ యూనిట్లు, 2,330 వీవీప్యాట్‌లు అవసరమని.. ఇదే స్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంల అవసరం ఉందన్నారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అదనపు యూనిట్లను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు. ఈవీఎం మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ఆన్‌లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసిన అనంతరం ఈ డేటా ఆధారంగా గొల్లపూడిలోని ఈవీఎం గోదాము వద్ద ఈవీఎంలను నియోజకవర్గాలకు అందించే ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.

అగ్రస్థానం మనదే

- ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి కృష్ణా జిల్లా హవా
- బాలికలదే పైచేయి
- ఫస్ట్, సెకండియర్లలో కృష్ణాకు ప్రథమ స్థానం
- ఎన్‌టిఆర్‌కు తృతీయ స్థానం
- కృష్ణాలో ఫస్టియర్లో 84 శాతం, సెకండియర్లో 90 శాతం
- ఎన్టీఆర్‌లో 79 శాతం, 87శాతం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, కలెక్టరేట్ (కృష్ణా), ఎడ్యుకేషన్ (విజయవాడ) : ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి కష్ణా జిల్లా హవా సాగింది. ఇంటర్, ప్రథమ ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో రెండింట్లోనూ కష్ణాజిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఎన్టీఆర్ జిల్లా రెండు సంవత్సరాల్లోనూ తతీయ స్థానం సాధించింది. శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో కష్ణాజిల్లా తన సత్తా చాటుకుంది. రాష్ట్రంలోనే ఇంటర్ విద్యా కేంద్రంగా భాసిల్లుతున్న కష్ణాజిల్లా తన స్థానాన్ని పదిలపరుచుకుంది. మొదటి, ద్వితీయ సంవత్సరాల పరీక్షా ఫలితాల్లో కష్ణాజిల్లా 5వ ఏడాది రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఫలితాల్లో బాలికలదే పైచేయిగా ఉంది. గత కొన్నేళ్లుగా ఇంటర్ ఫలితాల్లో బాలికలు విజయ దుందుభి మోగించడం హర్షనీయం. జిల్లాల విభజన తరువాత తొలిసారిగా నూతన జిల్లాల వారీగా ఉత్తీర్ణత శాతం ప్రకటించారు. గత విద్యా సంవత్సరం ఫలితాలతో పోల్చుకుంటే ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. మొదటి సంవత్సరంలో 4 శాతం, ద్వితీయ సంవత్సరంలో 5 శాతం పెరిగింది. ఇంటర్ ఫలితాల్లో కష్ణాజిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిస్తే, ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఇంటర్మీడియట్ ఫలితాలను శుక్రవారం ఇంటర్ బోర్డ్ కార్యదర్శి విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. మొదటి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో 67 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తే, ఉమ్మడి కష్ణాజిల్లాలో 81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే కష్ణాజిల్లాలో 84 శాతం మంది, ఎన్టీఆర్ జిల్లాలో 79 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తే, ఉమ్మడి కష్ణాజిల్లాలో 88 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానం దక్కించుకున్నారు. అలాగే కష్ణాజిల్లాలో 90 శాతం మంది, ఎన్టీఆర్ జిల్లాలో 87 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గత ఐదేళ్లుగా ఫలితాల్లో కష్ణాజిల్లానే ప్రథమ స్థానంలో ఉంటోంది. 2022-23విద్యా సంవత్సరంతో పోలిస్తే ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది. కష్ణా జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 20,324 మంది హాజరు కాగా, 17,070 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలురు 16,502 మంది హాజరుకాగా, 7,814 మంది, అలాగే బాలికలు 21,981 మంది హాజరుకాగా, 15,367 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు కష్ణాజిల్లా నుంచి 17,425 మంది హాజరుకాగా, 15,688 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలురు 13,764 మంది హాజరుకాగా, 8,160 మంది, బాలికలు 18,575 మంది హాజరుకాగా, 14,840 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సవంత్సర ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే కష్ణా జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 38,307 మంది విద్యార్థులు హాజరు కాగా, 30,353 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 34,156 మంది హాజరు కాగా, 29,707 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎన్‌టిఆర్ జిల్లా 79 శాతం ఉత్తీర్ణతతో మూడో స్థానం, అలాగే సీనియర్ ఇంటర్ ఫలితాల్లోనూ 87 శాతం ఉత్తీర్ణతతో మూడో స్థానం సాధించింది. ఎన్‌టిఆర్ జిల్లాలోని మొత్తం 10 ప్రభుత్వ కళాశాలల్లో కంచికచర్ల ప్రభుత్వ కళాశాల నూరు శాతం సాధించి ప్రథమ స్థానం, కష్ణలంక ప్రభుత్వ కళాశాల 72.58 శాతం సాధించి ద్వితీయ స్థానం సాధించాయి. గత ఆరేళ్ల నుండి ఇంటర్ ఫలితాలను పోలిస్తే గత రెండేళ్లుగా ఇంటర్ ఉత్తీర్ణత శాతం పెరుగుతోంది. గత ఏడాదితో పోల్చిచేస్తే ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం తిరిగి పూర్వవైభావాన్ని సంతరించుకుంది. 2017 సంవత్సరంలో 86 శాతం, 2018లో 84 శాతం, 2019లో 81 శాతం, 2020లో 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2021లో కరోనా నేపథ్యంలో అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రకటించారు. 2022లో 72 శాతం, 2023లో 83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 88 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది ఇంటర్ ఫలితాలతో పోల్చుకుంటే ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగింది.



నేడు "మేమంతా సిద్ధం' బస్సు యాత్ర ప్రవేశం

13, 14 తేదీల్లో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో జగన్ పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ, కృష్ణా ప్రతినిధి

వైసిపి అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన "మేమంతా సిద్ధం" బస్సుయాత్ర శనివారం ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించనుంది. 'మేమంతా సిద్ధం' 14వ రోజు యాత్రం శనివారం గుంటూరు జిల్లా నంబూరు బైపాస్ (శుక్రవారం రాత్రి బస చేసిన చోటు) నుండి ప్రారంభమవుతుంది. అక్కడ నుండి ఉదయం బయలుదేరి కాజా, మంగళగిరి బైపాస్ మీదగా 11 గంటలకు మంగళగిరిలోని సికె కన్వెన్షన్ వద్దకు చేరుకుంటుంది. అక్కడ చేనేత కార్మికులతో సిఎం జగన్ ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం కుంచనపల్లి బైపాస్ మీదగా తాడేపల్లి బైపాస్‌కు చేరుకుంటుంది. భోజన విరామం అనంతరం కనకదుర్గ వారధి మీదుగా ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశిస్తుంది. విజయవాడలోకి బస్సు యాత్ర ప్రవేశించి నగరంలోని వారధి, శిఖామణి సెంటర్, చుట్టుగుంట, భగత్ సింగ్ రోడ్, పైపుల రోడ్, కండ్రిక మీదుగా సాగుతుంది. అనంతరం విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు, నిడమానూరు బైపాస్ మీదుగా వెళుతుంది. అక్కడి నుండి కృష్ణాజిల్లాలోకి ప్రవేశిస్తుంది. గన్నవరం మండలం కేసరపల్లి బైపాస్ శివారులో ఏర్పాటు చేసిన రాత్రి బస శిబిరానికి చేరుకుంటుంది. ఈ మేరకు 14వ రోజు బస్సుయాత్ర షెడ్యూల్‌ను వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం శుక్రవారం విడుదల చేశారు.



పౌరసత్వ సవరణ చట్టం కరపత్రాలు పంపిణీ

సిపిఎం కార్యకర్తల అరెస్టుకు వెలంపల్లి వత్తిడి

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని సింగ్‌నగర్ ప్రాంతంలో ప్రజలకు, ముస్లిం సోదరులకు సిపిఎం కార్యకర్తలు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఈ అంశంపై సిపిఎం వైఖరిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అయితే వైసిపి అభ్యర్థి వెల్లంపల్లి శ్రీనివాసరావు అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చి సిపిఎం కార్యకర్తలపై కేసులు పెట్టించడానికి ప్రయత్నించారు. సిపిఎం నాయకులు, కార్యకర్తలు... అధికారులకు ఈ అంశాన్ని వివరించి అరెస్టు ప్రయత్నాన్ని నిరసించారు. వెల్లంపల్లి గతంలో బిజెపి అభ్యర్థిగా పశ్చిమ నియోజకవర్గంలో పోటీచేసి ఓడిపోయారని, ప్రస్తుతం వైసిపి శాసనసభ్యుడిగా ఉన్నా, బిజెపి భావజాలాన్ని వదులుకోలేకపోతున్నారని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెలంపల్లి నిజస్వరూపాన్ని అన్ని వర్గాల ప్రజలు గమనించి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి, నాయకులు దడాల సుబ్బారావు, జి.నటరాజు తదితరులు

మహాత్మ జ్యోతిరావు పూలేకు కెవిపిఎస్ ఘన నివాళి

ప్రజాశక్తి - విజయవాడ : కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ కార్యాలయంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంఢ్ర మాల్యాద్రి అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు హాజరయ్యి పూలే చిత్ర పటానికి పూలదండవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సనాతన ధర్మం దేశంలో వున్న మనుషులు అందరు ఒక్కటి కాదని, కుసంస్కారంతో విద్వేషాలు రేపి కుల దురహంకార తత్వంతో స్వేచ్ఛ, సమానత్వం, విద్య, ఉద్యోగాలు, భూ సేద్యం, శ్రమ వేతనం దక్కనివ్వకుండా బలమైన కుల వ్యవస్థను అడ్డుపెట్టుకొని, ఘోరమైన కుల వివక్షను ఆర్ఎస్ఎస్ సనాతన ధర్మం పేరుతో అమలు చేసిందన్నారు. ఈ అసమానతలను రూపు మాపేందుకు మహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ విద్యను అందించి చైతన్యం కలిగించారని అన్నారు. మనుషుల్లోని మానవత్వాన్ని వెలుగులోకి తీసుకొచ్చారని కొనియాడారు. ప్రజలందరికీ ఆదర్శ మూర్తిగా నిలిచారని, తన భార్య సావిత్రిబాయి ద్వారా కుల అసమానతలపై విద్యను పదునైన ఆయుధంగా మలిచారని, కుల వ్యత్యాసాలు పాటించే వారిపై సమిష్టి సామాజిక పోరాటం నడిపారని, సమాజ హితం చాటారని కొనియాడారు. ఈకార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండిమెడ క్రాంతి కుమార్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జినటరాజు, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదే సుబ్బారెడ్డి, జాతీయ ఫోటో అవార్డు గ్రహీత ఎం.రమణ, ఐలు జిల్లా నాయుకులు నామాల శ్యాంబాబు, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు చింతల శ్రీనివాస్, జి అరుణ, తాళ్లూరి నరసింహారావు పాల్గొన్నారు.

సిపిఎం ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : సింగ్‌నగర్ కృష్ణ హోటల్ సెంటర్ ఎంబి భవన్ కార్యాలయంలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ విజయవాడ ఎలాంటి అభివద్ధికి నోచుకోకుండా ప్రజలను మోసం చేస్తున్న బిజెపి, టిడిపి, జనసేన, వైసిపిలను ఓడించాలని పిలుపునిచ్చారు. విజయవాడను ఏమేరకు అభివద్ధి చేశారో గత పదేళ్లలో అధికారం చెలాయించి టిడిపి, వైసిపి ఎంఎల్ఎలు ప్రజలకు తెలియజేయాలని సవాల్ విసిరారు. నగర అభివృద్ధికి వారు చేసిందేమీలేదన్నారు. ప్రజలకు మంచినీళ్ల కూడా ఇవ్వలేని ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. కేంద్రంలోని బిజెపితో పెట్టుకుని పోటీచేస్తున్న టిడిపి, జనసేనలకు బుద్ధిచెప్పాలన్నారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు, నాయకులు కె.దుర్గారావు, నిజాముద్దీన్, సిఐటియు నాయకులు ఎం.ఎస్.పాత్రుడు, ఏసు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

లింక్ డాక్యుమెంట్ పోయినది.

ఎన్టీఆర్ జిల్లా, తిరువూరు మండలం తిరువూరు పట్టణానికి చెందిన పూల రాంబాబు సన్నాఫ్ సాంబశివరావు అను నాపేరుతో తిరువూరు సబ్ రిజిస్ట్రారు కార్యా లయంలో 846/1993 నెంబరు గల లింక్ డాక్యుమెంట్ ఉన్నది. తిరువూరు రాజుపేటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ADB లో రుణం తీసుకునేందుకు ది. 08-4-2024న వ తేదీన ఇంటి నుండి సదరు ఒరిజనల్ లింక్ డాక్యుమెంట్ తీసుకుని బైక్‌పై వెళ్లుచుండగా మార్గమ ధ్యలో సదరు డాక్యుమెంట్ ఎచ్చటనో జారిపోయినది. నేను ఎంత వెతికిననూ జాడ కనిపించలేదు. సదరు ఒరిజనల్ లింక్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది నెంబర్ కు తెలియజేయగలరు.

ఇట్లు
పూల రాంబాబు
సెల్ : 9550159646

ప్రకటన

నా క్లయింటు విజయవాడ అర్బన్, కృష్ణలంక, భ్రమరాంబపురం, డోర్ నెం. 41-22/2-13 కాపురస్తులు బీనపాటి వెంకటయ్య (లేటు) కుమారుడు వెంకటరెడ్డి (సెల్ నెం. 83091 46032) గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తిని గొర్తి మల్లిఖార్జునరావు (లేటు) గారి భార్య గొర్తి కమలకుమారి మరియు వారి కుమారులు, కుమార్తె (1) గొర్తి సుదర్శనరావు, 2) గొర్తి కిరణ్‌కుమార్ 3) సంధ్యారాణి, 4) గొర్తి కళ్యాణ్‌కుమార్, డోర్ నెం. 41-27-17, కోతమిషన్‌రోడ్డు, కృష్ణలంక, విజయవాడ టౌన్, ఎన్టీఆర్ జిల్లా, ఆధార్ నెం. 6296 3307 4417 (కమలకుమారి). మరియు గొర్తి గున్నరాజు (లేటు)గారి కుమారుడు గొర్తి విశ్వనాధాచారి డోర్ నెం. 41-27-17, కోతమిషన్ రోడ్డు, కృష్ణలంక, విజయవాడ టౌన్, ఎన్టీఆర్ జిల్లా. ఆధార్ నెం. 9070 6268 8770 వారి వద్ద నుంచి కొనుగోలు చేసుకొనుటకు మరియు రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు నా క్లయింటు సిద్ధంగా వున్నారు. సదరు స్థిరాస్తిని కాళహస్తి వెంకటేశ్వరరావు (లేటు) గారి భార్య రత్నాయమ్మ (లేటు) వ్రాయించి ఇచ్చిన వీలునామా (2019) ద్వారా సంక్రమించుకొని మరియు పార్టీషన్ చేసుకొనియున్న (2023) స్థిరాస్తిని నేటికి పూర్తి హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు.

కావున ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లెయిమ్‌లు, కోర్టుకేసులు, ఎటాచ్‌మెంట్లు, తాకట్టులు, అన్యాక్రాంతములు, మనోవర్తి హామీలు, భాగలబ్ధి తగాయిదాలు వగైరా వున్నయెడల యీ తేదీ నుంచి 15 రోజులలోపుగా ఈ దిగువ చిరునామాకు లిఖిత పూర్వకంగా రిజిష్టరు పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియజేయగలరు. తదుపరి వచ్చు ఎటువంటి క్లెయిమ్‌లు, అభ్యంతరములు వగైరాలు నా క్లయింటును గాని, ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని గాని ఏ విధంగాను బైండ్ చేయజాలవు.

షెడ్యూలు :- ఎన్‌టిఆర్‌జిల్లా, విజయవాడ టౌన్, కృష్ణలంక, పాత పోస్టాఫీసు రోడ్డు, డోర్ నెం. 41-2-63, పాత అసెస్మెంటు నెం. 9024 కొత్త అసెస్మెంటు నెం. 1073120752. ఆస్తి చ.గ. 39.68లలో దక్షిణంవైపు చ.గ. 13.19 (ఏ-షెడ్యూలు) మరియు మధ్య భాగము చ.గ. 13.19 (బి-షెడ్యూలు) స్థిరాస్తి నివేశన స్థలములో గల డాబాకొట్టు భాగముగా గల ఆస్తికి హద్దులు :
తూర్పు : మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు
దక్షిణం : పెరవల జగన్మోహనరావు గారి ఆస్తి.
పడమర : జవ్వాది రాధిక గారి ఆస్తి.
ఉత్తరం : గొర్తి వెంకట మధుసూదనరావు (సి-షెడ్యూల్ ఆస్తి)
మొత్తం చ.గ. 26.38.

గాలి అమర్‌నాథ్‌రెడ్డి,
న్యాయవాది,
విజయవాడ. **కృష్ణలంక, విజయవాడ.**
ది.12-4-2024 **సెల్ : 9966470218.**

ఎల్‌బిజి వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన ధూళిపాళ్ల మృతి

వార్త మెయిన్ పేజీలో



ధూళిపాళ్ల వెంకటేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, నాయకులు కాజ సరోజ తదితరులు

ఓ.పి. సమన్లు
మహారాజశ్రీ మంగళగిరి సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
H.M.O.P. No. 59/2023

Between:
Daram Gopala Krishna, S/o Sivannarayana, Yadavapalem, Nidamarru Village, Mangalagiri, Guntur ....వాది
మరియు
Daram @ etta Naga Lakshmi .... ప్రతివాది
To,
Daram @ etta Naga Lakshmi, D/o etta Venkateswara Rao, R/o D.No. 77-34-12, Thupakula Rama Krishna Road, Prakash Nagar, Singh Nagar, Vijayawada.

పై నెంబరు ఓ.పి.లో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారం మీరు ది. 3-5-2024న ఉదయం 10-30 గం.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు అడ్వకేటు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపనలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
రామకృష్ణ దేవరకొండ.
వాది తరఫు అడ్వకేటు,
మంగళగిరి.
సెల్ : 9866230472.

మహారాజశ్రీ '14' వ అదనపు జిల్లా జడ్జి కోర్టు మరియు అడిషనల్ ఫ్యామిలీ కోర్టు జడ్జి వారి కోర్టులో, విజయవాడ.
జి.డబ్ల్యు. ఒ.పి. నెం. 16/2024.

బిట్వీన్:
కొత్తపల్లి కిరణ్ బాబు, తండ్రి: కె. వెంకటేశ్వరరావు, వయస్సు: 51 సం॥లు, వ్యాపారము, నివాసము: డోర్ నెం. 3-28-18/15, 3వ లైన్, బృందావన్ గార్డెన్స్, పట్టాభిపురం, గుంటూరు -6, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. ....పిటిషనర్
మరియు
నిల్ ....రెస్పాండెంట్.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, పై తెలిపిన పిటిషనర్ అయిన కొత్తపల్లి కిరణ్ బాబు గారు తన మైనర్ కుమార్తె అయిన కొత్తపల్లి శాయి శ్రీనిధి కి ఈ దిగువ షెడ్యూల్ దాఖలా జాయింట్ స్థిరాస్థి లో ఆమెకు హక్కుగల 1/3 వ వంతు అన్ డివైడెడ్ భాగము అనగా చ.గ.113.5708 స్థిరాస్థిని అమ్ముటకు అనుమతించమని కోరుతూ, పై తెలిపిన శ్రీ కోర్టువారి ముందు పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు విషయమై ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు ఉన్నయడల ది:30-05-2024 వ తేదిన పై తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥ లకు స్వయముగా గానీ, లేక వకీలు గానీ హాజరై అభ్యంతరములు ఉన్న యడల తెలియచేసుకొనవలెను. అభ్యంతరములు ఏమియు లేనియడల శ్రీ కోర్టు వారు తదుపరి న్యాయ పరమైన ఉత్తర్వులు జారీ చేయగలరని ఇందు మూలముగా తెలియపర్చటమైనది.

షెడ్యూల్:
యన్.టి.ఆర్ జిల్లా, (పూర్వపు కృష్ణా జిల్లా), ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన గొల్లపూడి గ్రామ రీ సర్వే నెం.207/1ఎ, 207/1బి, 207/1సి, దాఖలా ఆస్థికి హద్దులు:
తూర్పు: గరికపాటి సాయిలక్ష్మీ గారి ఆస్థి.
దక్షిణం: అ.33-0 లు వెడల్పు గల రోడ్డు.
పడమర: సి- షెడ్యూల్ ఆస్ధి.
ఉత్తరం :రావుల రమాదేవి గారి ఆస్థి.
పై నాలుగు హద్దుల మధ్య చ.గ. 340.7125 లు లేక చ.మీ 284.87 ర్లు స్థిరాస్థి నివేశన స్థలము. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ప్రచురించటమైనది).
వాయిదా తేదీ: 30-05-2024.
విజయవాడ,
తేది: 10-04-2024. **ఇట్లు,**
ఎ.వి. రమణారావు,
అడ్వకేట్ & నోటరీ,
శివశాయి వీధి, కొండపల్లి.
ఇబ్రహీంపట్నం మండలం, యన్.టి.ఆర్ జిల్లా.
సెల్: 98661 72608.

IN THE COURT OF III ADDL JUNIOR CIVIL JUDGE: VIJAYAWADA
O.S. 81 OF 2021

BETWEEN
STATE BANK OF INDIA, RACPC-1, Benz circle, Vijayawada ... Plaintiff
AND
1) Purijala Bala Subrahmanyam son of P.V.S.Sanyasi, 2) Purijala Lakshmi Narsu wife of P.Bala Subrahmanyam, 1 AND 2 R/o. D.No. 59A-5-19, 3rd lane, New Postal Colony, Near Saibaba Temple, Vijayawada-8 ...Defendants

Defendants take suit summons in the above suit filed against you, by the bank for realization of the suit amount of Rs. 1,38,254/- under the loan account no. 62018110741 and the said suit stands posted to 18-04-2024 for your appearance. Appear before the Hon'ble Court on that day at 10.30 A.M., personally or through an advocate. Else next step follows.

// By Order //
T.V.N.VASUDEVA RAO
Advocate for Plaintiff.
Gudivadavari Street,
Vijayawada-1.

మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. 30/2023

బిట్వీన్ :
Sikharam Bala Bhaskara Rao ....వాది
Vs
Chaluwadi Venkata Suresh .... ప్రతివాది
To,
Chaluwadi Venkata Suresh, Employee, S/o Venkata Subba Rao, C/o Yelchuri Prasada Rao, Opp. Bus Stand, Kankipadu Village & Mandal, NTR District.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టువారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 30-4-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరఫు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 30-4-2024
జె.శివగణేష్,
వాది తరఫు అడ్వకేట్, తెనాలి.
సెల్ : 78930 96457

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE :: TENALI
I.A.No.601/2023 and I.A.No.602/2023 and I.A.No.625/2023 in I.A.No.600/2019 in O.S.NO.60/2017

1. Kesani Koteswara Rao (died) And others ... Petitioners/ plaintiffs
and
1. Murala Saileela and others ....Respondents
R2. Parisa Ademma, Wife of Mohan Rao, Aged about 55 years, Hindu, House wife, R/o Mubarak Centre,Bandipalli Road, Gudivada, Krishna District
R4. Konnangi Atchamma
R5. Medisetty Baby Rani

ఈ పై నెంబరు దావా దావాలోని పిటిషన్లులో ప్రతివాదులు 2, 4 మరియు 5 అయిన మీకు అనేక పర్యాయాలు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు పేపరు ప్రకటనకు ఆర్డర్ వేస్తూ మీ యొక్క హాజరు నిమిత్తము **ది.15.04.2024** కి వాయిదా వేసివున్నారు. కావున ఆరోజు ఉదయం **గం.10.30** లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని, హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల శ్రీ కోర్టు వారిచే మీకు పరోక్షముగా విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియ పరచడమైనది.

వాయిదా : 15.04.2024.
పిటీషనర్స్ తరఫు న్యాయవాది
Maddi Mallikarjuna Rao,
Advocate, Tenali.
సెల్ : 9849409141

దస్తావేజులు పోయినవి

నా పేరు పెదల మరియమ్మ, ఫ్లాట్‌నెం. 1617, డోర్ నెం. 20-4/1-10, న్యూ రాజరాజేశ్వరిపేట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా. నా ఇంటి దస్తావేజులు పత్రం / సం॥ 10047/2024 లింక్‌లో ఒరిజినల్ సేల్ డీడ్ పత్రం/సం॥ 9027/2023 లు అయోధ్యనగర్ జిరాక్స్ షాపువద్ద పోయినవి. ఎవరికైననూ దస్తావేజు పత్రాలు దొరికిన యెడల దయచేసి ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

సెల్ నెం. 9391561394.

మహారాజశ్రీ ఏలూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి (సివిల్ జడ్జి సీనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S. No. 14/2020

మధ్య:
పుట్టి సుబ్బారావు (డైడ్)
పుట్టి నందకుమార్ -వాది
మరియు
పుట్టి కస్తూరిబాబు మరియు 13 మంది వగైరా -ప్రతివాదులు

వాది దాఖలు చేసిన పేపరు పబ్లికేషను శ్రీ కోర్టు వారి ఆర్డరు ద్వారా

టు:
7వ ప్రతివాది: పల్లా వాణి, భర్త: (లేటు) బాబ్జి, డోర్ నెం. 8-338-2, గౌతమ్ స్కూల్ వెనుక, శాంతినగర్, గుడివాడ, కృష్ణా జిల్లా.

పై నెంబరు దావా గ్రంధములో ఇందలి వాది సుబ్బారావు దివంగతులైనందున ఆయన స్థానే రెండవ వాదిని వారసునిగా చేర్చమని దాఖలు చేసిన పిటీషనులో మీతోపాటు మిగతా ప్రతివాదులకు కూడా సమన్లు ఆర్డరు చేయగా మీరు సదరు సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు పబ్లికేషను ద్వారా సమన్లు ఆర్డరు చేసియున్న ఈ దావా ది. 22-04-2024 నాటికి వాయిదా అయివున్నది. కావున **ది. 22-04-2024 నాడు పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గానీ మీ అభ్యంతరములు తెలుపని యెడల మీ పరోక్షమున సదరు పిటీషను తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
యస్.టి.వి.ప్రసాద్
స్థలం: ఏలూరు న్యాయవాది, ఏలూరు
తేది: 10-04-2024 సెల్: 9848977538

In the Court of the II Addl. District Judge, Eluru (W.G.Dt) (A.P)
M.V.O.P. No. 487/2023

Between:
Vankayala Veera Venkata Suryanarayana ...*Petitioner*
AND
Kotha Bala Venkata Mani Sai & 2 Others ...*Respondents*

To:
R-1: Kotha Bala Venkata Mani Sai, S/o. Venkata Murali Krishna, Driver of Car bearing No: AP-39-NR-0342.
R-2: Kotha Venkata Murali Krishna, S/o. Venkateswarlu, Owner of Car bearing No: AP-39-NR-0342.
Both R-1 & R-2 are resident of D.No. 23-25-2/2, Mylavarapu vari Street, Satyanarayanapuram, Vijayawada, Krishna District (A.P)
R-3: ICICI Lombard General Insurance Co. Ltd., rep. by its Legal Manager, D.No. 6-3-698/3, Ist Floor, Venkat Plaza II, Panjagutta, Hyderabad, Telangana State.

మీరు పై తెలిపిన M.V.O.P. No. 487/2023 లో Respondents 1 to 3 అయి ఉన్నారు. మీరు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున Hon□ble II Addl. District Judge, Eluru కోర్టు వారి ఉత్తరువు ప్రకారం మీరు **15-4-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలున్న శ్రీ కోర్టు వారితో మనవి చేసుకోవలసినది. లేని ఎడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
G.J.V.R.G.SIVA SANKAR
Eluru Advocate, Eluru
10-4-2024 Cell: 9666463737



గొంతెండుతున్నా పట్టించుకోరా..!

నిధులు కేటాయించినా ముందుకు సాగని పనులు

ప్రజాశక్తి-పెడన: అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్నచందంగా పట్టణ ప్రజల పరిస్థితి దాపురించింది. వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని లక్షలాది రూపాయలు తాగునీటి కోసం వెచ్చించిన నేటికీ అమలు చేయలేదు. ఫలితంగా గుక్కెడు నీటి కోసం రోజుల తరబడి పడి కాపులు కాయాల్సి వస్తుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు వేసవి కాలంలో దాహం కేకలు వినిపించకూడదని ఎన్ని సార్లు ఆదేశాలు జారీ చేసిన వాటిని అమలు పరచడంలో నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్నంలోని 23వ వార్డులో కాకుండా కొత్తగా మరో మూడు కాలనీలు నిర్మించారు. అయితే వీరందరికీ మంచినీటి సరఫరా పైపులైన్లు లేవు. దీంతో మున్సిపాలిటీ చెందిన ఒకే ఒక ట్రాక్టర్ ట్యాంకర్‌తో పట్టణ శివారు ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. అయితే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరిలో జరిగిన పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశంలో రానున్న వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చేందుకు పెద్దపీట వేశారు. వీటి నిమిత్తం నీటి సరఫరా విద్యుత్ చార్జీలు 35 లక్షలు, అలాగే మంచినీటి ట్రాక్టర్లకు ఆయిల్ నిమిత్తం నాలుగున్నర లక్షలు, మంచినీటి ట్రాక్టర్ల మరమ్మతులకు లక్ష రూపాయలు, అద్దె వాటర్ ట్యాంకర్లకు 2 లక్షలు, అదేవిధంగా పట్నంలోని పలు ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు లక్షన్నర కేటాయిస్తున్నట్లు ఆమోదం తెలిపారు. అంటే పురపాలక సంఘం నుంచి 44 లక్షల రూపాయలు నిధులను కేవలం మంచినీటి కోసమే కేటాయించారు. కానీ నేటికీ మున్సిపాలిటీకి చెందిన ఒకే ఒక్క వాటర్ ట్యాంకర్ నుంచి సరఫరా జరుగుతుంది. ఒక ట్యాంకర్ కావడంతో పట్టణ శివారు ప్రాంతాలైన రాజీవ్ నగర్ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, కట్లపల్లి కాలనీ, బల్లిపర్రు కాలనీ, అలాగే పైడమ్మ కాలనీ, పల్లోటి పబ్లిక్ స్కూల్ వెనుకవైపు ఉన్న రెండు కాలనీలోనూ ఐదు రోజులకు ఒకసారి ట్యాంకర్ వస్తుందని ప్రజలు చెబుతున్నారు. వచ్చే అరకొర నీరు సరిపోవడంలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోజు విడిచి రోజు ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ ఎఇ రామాంజనేయులు వివరణ కోరగా మున్సిపల్ పరిధిలో మున్సిపాలిటీ కి చెందిన ట్రాక్టర్ ట్యాంకర్ ఒకటి సరిపోతుందని, వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని నిధులను బడ్జెట్లో అంచనాల వేసి ఆమోదించినా మాట వాస్తవమే అన్నారు. అయితే వాటిని ఖర్చు చేయకుండా పొదుపు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అత్యవసరమైతే ఉన్నతాధికారులకు ఒక ట్రాక్టర్ ట్యాంకర్ అద్దెకు నిర్వహించేందుకు అనుమతులు కోరతామని చెప్పారు.



వెనిగండ్ల కోసం అల్లుడి ప్రచారం

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము అల్లుడు ఎన్ఆర్ఐ పిన్నమనేని ప్రతాప్ శుక్రవారం స్థానిక బైపాస్‌రోడ్డు నుండి ఏలూరు రోడ్డు మీదగా నెహ్రూచౌక్, మార్కెట్ సెంటర్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి షాపుకు వెళ్లి వెనిగండ్ల రాముకు అవకాశం ఇస్తే గుడివాడ అభివద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు గోవాడ శివ, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు నెరుసు కాశీ, యువత నున్న పృథ్వీతేజ్, కొల్లిపర పవన్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

బైకు దొంగకు జైలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం ప్రాంతంలో బైక్ దొంగతనం చేసిన కేసులో నిందితుడు గోపయ్యకు జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం గన్నవరం కోర్టు తీర్పు ఇచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. గోపయ్య అనే యువకుడు బైక్ దొంగతనాలు చేసి వాటిని అమ్ముకోవడం ద్వారా వచ్చే డబ్బుతో జల్సాగా జీవితం గడుపుతున్నాడు. గన్నవరం పరిసర గ్రామాల్లో ఆరు చోట్ల బైకులను ఎత్తుకుపోయాడు. ఆరు కేసులలో నేరానికి ఒక్కో నేరానికి మూడు నెలల కఠిన కారాగార శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

పోస్టల్ బ్యాలెట్‌లు వినియోగించుకోవాలి : దేవరపల్లి

ప్రజాశక్తి-చల్లపల్లి: రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ప్రతిఒక్కరూ పూర్తిస్థాయిలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్‌బాబు కోరారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన దరఖాస్తు ఫారం12ను ఉద్యోగులతో కలిసి శుక్రవారం చల్లపల్లి తహశీల్దార్ డి.సుమతికి అందజేశారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొన్న సందర్భంగా ఫలితాలలో ఉద్యోగులకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కీలకం అయ్యే అవకాశం ఉందన్నారు. నిబద్ధత, నిస్వార్థం, నిజాయితీతో పని చేసే అభ్యర్థులను చట్టసభలకు పంపడానికి ప్రజాస్వామ్యంలో ఉద్యోగులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ వంతు కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు చింతల శ్రీనివాస్, ఆర్. వెంకటేశ్వరావు, బి.చెన్న కేశవరావు తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సభ్యులు


ఇంటర్ ఫలితాల్లో విద్యార్థినుల ప్రతిభ



ప్రజాశక్తి-చల్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక విజయ జూనియర్ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో కె.తేజశ్రీ వెయ్యికి 989 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారు. జూనియర్ ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ మీడియం ఎంపీసీ కోర్సులో బాస జ్యోత్స్న 470కి 464 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది విద్యార్థినులను అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ చల్లపల్లి అధ్యక్షునిగా లెనిన్

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా తనను నియమించినట్లు అందె లెనిన్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ చల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా గా నియమించినందుకు ఏపీ పీసీసీ దనేకుల మురళి, వింత సంజీవరెడ్డి అవనిగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అందె శ్రీరామ్ మూర్తికి ధన్యవాదాలు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అందే శ్రీరామమూర్తిని గెలిపించుకుంటామని అన్నారు.



వాలంటీర్లు రాజీనామా చేయొద్దు : యలవర్తి

ప్రజాశక్తి-గుడివాడ

గ్రామ, వార్డు వాలంటీర్‌లు వైసిపి నాయకుల మాటలు నమ్మి రాజీనామాలు చేయవద్దని మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబులు అన్నారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిటిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నీతిగా, న్యాయంగా పనిచేస్తే టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లు వాలంటీర్‌లకు గౌరవ వేతనం కింద రూ.10 వేలు ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఉద్యోగులకు ఇచ్చే అన్ని సౌకర్యాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టిడిపి మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, పొట్లూరి వెంకటకృష్ణారావు, బాలసాని భవానీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు సంత రోడ్డులోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో 22 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లజోళ్లు శుక్రవారం పంపిణీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. జిఎస్టి మల్టీపుల్ కో ఆర్డినేటర్, ఇమ్మిడియేట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ దామర్ల శ్రీ శాంతి సహకారంతో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వైపిసి ప్రసాద్‌చే విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు.



నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: కవుతరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 13వ తేదీ శనివారం ఉదయం 7 నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎఇఇ సుబ్బారెడ్డి తెలిపారు. మెయింటెనెన్స్ నిమిత్తం ఈ విద్యుత్ సరఫరా నిలుపుదలను మండలంలోని అన్ని గ్రామాల్లో చేస్తున్నట్లు ఆయన తెలిపారు. **మచిలీపట్నం రూరల్:** విద్యుత్ లైన్లు మరమ్మతులు జరుగుతున్న కారణంగా శనివారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు ఈడేపల్లి శ్రీనివాస్ నగర్ కాలనీ, జల్లువారి వీధి, పోస్టల్ కాలనీ పంచాయతీరాజ్ కాలనీ ఏరియాలకు, కోన, శారద నగర్ విద్యుత్ సబ్ స్టేషన్లలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 7 నుండి 10 గంటల వరకు ఆయా ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మచిలీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.భాస్కరరావు తెలిపారు.

దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడుదాం

కూటమి అభ్యర్థులు యార్లగడ్డ, బాలశౌరి

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరంలోని ఏబీ కన్వెన్షన్‌లో టీడీపీ కూటమిలోని మూడు పార్టీల సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గం నలువైపుల నుంచి మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఈ సమావేశంలో గన్నవరం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం పార్లమెంట్ జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించి, దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ఎన్నికలు పూర్తయ్యే వరకు నిరంతరం కష్టపడి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్నా, మూల్పూరి సాయి కళ్యాణి, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, రూరల్ మండల అధ్యక్షులు గొడ్డళ్ల చిన్న రామారావు పాల్గొన్నారు.

వంశీ ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం: వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరుతూ నియోజకవర్గంలోని నున్న గ్రామంలో శుక్రవారం వంశీ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. పేదలకు, రోగులకు ఆర్థిక సహాయం అందించారు. జగన్ ప్రభుత్వం మళ్లీ గెలవాలని కోరారు. నున్నలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశానని వివరించారు. ఈ కార్యక్రమంలోవైసిపి నాయకులు పాల్గొన్నారు.

25 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలం ఆరుగొలను, వేలేరు గ్రామాలకు చెందిన వాలంటీర్లు శుక్రవాకం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆరుగొలను 12 మంది, వేలేరు 13 మంది వాలంటీర్లు శుక్రవారం బాపులపాడు ఎండిఒ కె.రత్న కుమారికి తమ రాజీనామా పత్రాలను అందించారు.

సత్తా చాటిన ఎస్‌విఎల్ క్రాంతి విద్యార్థులు

ప్రజాశక్తి-అవనిగడ్డ: ఇంటర్ పరీక్ష ఫలితాలలో అవనిగడ్డ ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సష్టించారు. ఆ కళాశాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులు బాగిరెడ్డి ప్రభ సుజిత ఎంపీసీ లో 470 మార్కులకు 464 మార్కులు, విశ్వం శెట్టి సుజిత 463 మార్కులు, అల్లంశెట్టి లిఖిత 461 సోడిశెట్టి సాయి భవాని 461, అన్నపురెడ్డి హాసిని 460, మేళ్లచెరువు వైష్ణవి 460 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం సీఈసీ విద్యార్థినిపావని 500 మార్కులకు 477 మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని ఉప్పాల ప్రియాంక 1000 మార్కులకు మార్కులకు 978 మార్కులు, బుద్ద శ్రీ వైష్ణవి 978 మార్కులు సాధించారు. సీఈసీ సెకండ్ ఇయర్ విద్యార్థిని పొన్నం భావని 1000 మార్కులకు 950 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఉన్నతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ దుట్ట ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ ఎన్‌వి నాగేశ్వరరావు అభినందించారు.

కూటమి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండలం తాళ్లపాలెం పంచాయతీ జొన్నలవాడి మోడి, సత్రవపాలెం, బోట్ల వానిపాలెంలో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యుడు కొనకళ్ల నారాయణరావు, బాలసౌరి తనయుడు అనుదీప్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మంచినీటి సమస్యను, వంతెన సమస్యను రవీంద్ర దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గోపు సత్యనారాయణ ,బంకే నారాయణ ప్రసాద్ పాల్గొన్నారు. **మోపిదేవి:** అనుభవం లేని వ్యక్తి చేతిలో పడి అభివృద్ధిలో కుంటుపడిన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి రాబోవు రోజుల్లో పెద్దన్న పాత్ర పోషించాలని ఎన్డీఏ కూటమి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. చిరువోలు గ్రామంలోని బిజెపి రాష్ట్ర నాయకులు చిరువోలు బుచ్చిరాజు నివాసం వద్ద శుక్రవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రాజబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో బాలశౌరి, అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. కూటమి అభ్యర్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ జన సంకల్ప యాత్రలో భాగంగా మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ ముమ్మర ప్రచారం నిర్వహించారు. మోపిదేవిలో కొలువుతీరిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన సెంటర్లో ప్రచారం చేపట్టారు. **పెదపారుపూడి:** వెంట్రప్రగడ గ్రామ శివారు పెద్ద దళితవాడలో పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి వర్ల కుమార్ రాజా సతీమణి మిత్రమ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. **హనుమాన్ జంక్షన్:** ప్రజలకు, రైతులకు సకాలంలో సంక్షేమ ఫలాలు అందించాలంటే టీడీపీతోనే సాధ్యమని మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, తెలుగురైతు నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్ అన్నారు. వీరవల్లి శివారు నారాయణపురం, తిప్పనగుంట శివారు మురళీపురం టీడీపీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికీ శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. బాపులపాడు మండలం మల్లవల్లి, కొత్తమల్లవల్లి టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఇంటింటికీ ప్రజాగళం కార్యక్రమంలో యార్లగడ్డ సతీష్, లక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో అర్హులైన ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.



మాట్లాడుతున్న లక్ష్మణరావు

దృఢ సంకల్పంతో లక్ష్యసాధన

ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - మైలవరం : ప్రతి విద్యార్థి తన లక్ష్యం చేరాలంటే దఢ సంకల్పం అవసరమని కష్ణా గుంటూరు జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్ రావు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రిటైర్ ఉద్యోగుల భవనంలో వివిధ పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువులను కొనసాగించాలన్నారు. చదువుకు స్థాయితో పనిలేదని అనేకమంది వెనుకబడిన పేద వర్గాల నుండి కూడా ఐఏఎస్ ఐపీఎస్ లాంటి ఉన్నత చదువులను చదివిన వారు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు సిహెచ్.సుధాకర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్, కళాశాల కరస్పాండెంట్ మత్తే మార్గరేట్, ప్రైవేట్ పాఠశాలల నాయకులు జాన్ లాజరస్, ఎస్ఎఫ్ఐ మైలవరం మండల కార్యదర్శి ఎం చరణ్ యూటీఎఫ్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, వివిధ పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మైలవరంలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - మైలవరం : మైల వరంలోని చంద్రబాబునగర్‌లో మైల వరం నియోజక వర్గం వైసిపి అభ్యర్థి సర్నాల తిరుపతిరావు శుక్రవారం ఎన్నికల ప్రచా రాన్ని ప్రారంభిం చారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలను వివరించి, మరొకసారి వైసిపికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజు భార్గవి, ఉప సర్పంచ్ చామల సీతారామిరెడ్డి, ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న రాణి, గర్నెపూడి వెంకటరావు పాల్గొన్నారు.

బిసిలకు ప్రాధాన్యత

ప్రజాశక్తి మైలవరం : బిసిలను గుర్తించి సిఎం జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తు న్నారని ఎమ్మెల్సీ యేసు రత్నం అన్నారు. మైల వరం నియోజక వర్గ బీసీ మహాసభ శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయ సమీపంలో జరిగింది. ఈ సందర్భంగా హాజరైన యేసురత్నం మాట్లాడుతూ బిసిలంతా ఒక తాటిపైకి రావాలని, మైలవరం నియోజకవర్గంలో నిలబడిన బీసీ అభ్యర్థి సర్నాల తిరుపతిరావును గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ మంజు భార్గవి, బీసీ సంఘం నాయకులు శివశంకరరావు, జగదీష్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

పేటలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర టిడిపి పిలుపు మేరకు జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి శ్రీరామ్ రాజ గోపాల్ ఆదేశాల మేరకు 25వ వార్డు 61వ పోలింగ్ బూత్ క్రిష్టియన్ పేటలో భవిష్య త్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ సూపర్ 6 పథకాల గురించి ప్రజలకు వివరించారు. జగ్గయ్యపేటలో తాతయ్య గెలుపు, విజయవాడ పార్లమెంట్‌కి కేశినేని చిన్ని గెలుపు అవసరతను ప్రతి ఓటరుకు వివరించారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు కౌన్సిలర్ కర్ల, జోజి శాంత కుమారి, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేదరాలికి పారామౌంట్ అంత్యక్రియలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో గురువారం రాత్రి లక్ష్మీ అనే ఓ నిరుపేద మహిళ మరణించింది. ఆమె అంత్యక్రియలకు కుటుంబ సభ్యుల వద్ద ఆర్థిక స్తోమత లేకపోవడంతో మహా ప్రస్థానం వాహ నంలో ఉంచారు. రాత్రంతా మృత దేహం పారామౌంటు వైకుంఠ రథంలోనే ఉండటం తో పారామౌంట్ అధినేత సురేష్ కుమార్ ఉదయాన్నే అంత్య క్రియలు దగ్గ రుండి చేయించారు. బాధిత కుటుంబానికి సిబ్బంది అవసరమైన సహాయసహకారాలు అందజేశారు. పారమౌంట్ బిల్డింగ్స్ వారి నిర్వహణలో జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గాలలో మూడు వైకుంఠ రథాల ద్వారా అంతిమయాత్రలకు ఉచిత సేవలు అందిస్తున్న విషయం అందరికీ విదితమే. పారామౌంట్ సేవలు అవసరమైన వారు సమాచారం కొరకు 9010009111సంప్రదించాలని కోరారు.

భావ వ్యక్తీకరణతోనే విజయాలు



ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడే మరిన్ని విజయాలను అందుకుంటారని ఎపి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి అన్నారు. ఎపి ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు విజయవాడ కెబిఎన్ కళాశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరైన ఆచార్య కె.హేమచంద్రారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో వివిధ విద్యా విషయాలతో పాటు వారిలో ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే పలు నైపుణ్యాలను పొందించేందుకు ఉన్నత విద్యామండలి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా గత ఏడాది నుంచి రాష్ట్ర స్థాయిలో క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో రాష్ట్రంలో ఉన్నత విద్యామండలి పరిధిలో సుమారు 15 లక్షల మంది విద్యార్థులు హజరయ్యే అవకాశాన్ని కల్పించామన్నారు. రాష్ట్రంలో ఇటీవల మూడు ప్రాంతాల్లో ప్రాథమిక పోటీలను నిర్వహించి వాటి నుంచి 12 బందాలను సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలకు ఎంపిక చేసి విజయవాడకు ఆహ్వానించామని వివరించారు. ఈ విధమైన పోటీలు విద్యార్థుల సర్వతోముఖాభివద్ధికి అండగా ఉంటాయన్నారు. ఈ పోటీలకు కెబిఎన్ కళాశాల అండగా ఉందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి ఉన్నత విద్యామండలి అనేక వినూత్న కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి అధికారులు ఆచార్య చంద్రమోహన్‌రెడ్డి, డాక్టర్ ఎల్లారెడ్డి, ఎస్ శ్రీజ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కళాశాల అధ్యాపకులు బి.మోహన్‌తేజ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ తనిఖీ



ప్రజాశక్తి - వీరులపాడు : జుజ్జూరు కేంద్రంలో పెద్దాపురం గ్రామంలో సరిహద్దు చెక్‌పోస్ట్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేసిన స్పెషల్ ఎంఫోర్స్మెంట్ బ్యూరో యుఎస్ టిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ పెద్దాపురం గ్రామంలో తెలంగాణ ఆంధ్ర సరిహద్దులో ఉన్న చెక్ పోస్ట్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ విజయ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో నేపథ్యం సరిహద్దు చెక్‌పోస్ట్ పనిచేస్తున్న సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లో అజాగ్రత్తగా ఎవరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహన రాకపోకలను ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహిస్తూ అక్రమంగా మద్యాన్ని డబ్బును తరలించే ముఠాను కట్టడి చేయాలని తెలిపారు. తనిఖీ అనంతరం సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల సిబ్బంది డ్యూటీతో పాటు తమ ఆరోగ్యంగా కూడా కాపాడుకోవాలని కోరారు. వేసవిలో ఎండలో వడగాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు .చెక్ పోస్ట్‌లో డ్యూటీ ఉన్న సిబ్బంది చెక్పోస్ట్ వదిలి బయటికి వెళ్లినచో కచ్చితంగా సమయం రికార్డులో నమోదు చేయాలని కోరారు. రికార్డ్‌లో అవకతవకలు జరిగితే సిబ్బందిపై కఠిన చర్య తీసుకోవాల్సిన ఉంటుందని తెలిపారు.

పెండింగ్ జీతాలు విడుదల చేయాలని వినతి



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ కార్మికులకు చెల్లించవలసిన పెండింగ్ జీతాలను విడుదల చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వై.శంకర్ నాయక్‌కి కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పిలుపు మేరకు పెండింగ్ జీతాలు విడుదల చేయాలని, సంక్రాంతి పండుగ కానుకగా 1000/- రూ తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కొండపల్లి మున్సిపల్ కార్మికులకు 2 జతల యూనిఫాం, కొబ్బరి నూనె, చెప్పులు, సబ్బులు ఇవ్వాలని కోరారు. కొండపల్లి మున్సిపల్ వర్కర్స్‌కు ఫిబ్రవరి, మార్చి నెల జీతాలు తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఓ వారంలో బిల్లులు క్లియర్ చేసి మున్సిపల్ కార్మికుల జీతాలు ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు సిఐటియు మండల కార్యదర్శి ఎం.మహేష్ తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి మహేష్ కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ బి.అప్పారావు, ఉపాధ్యక్షులు బి.రమణ, బి.దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం రైతు భరోసా కేంద్రంలో జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులపై జిల్లా వనరుల కేంద్రం, ఎన్టీఆర్ జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు మోనీషా అవగాహన సదస్సు నిర్వహించారు.. వివిధ పంటల్లో జీవన ఎరువులు అజటోబాక్టర్, అజోస్పైరిల్లం, ఫోస్ఫొబ్యాక్టర్ లాంటివి వాడటం వల్ల మొక్కలకు నత్రజని మరియు భాస్వరం వంటి పోషకాలు అందుతాయని, నేలలో వుంటే ఉపయోగపడే బ్యాక్టీరియా ఇతర సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయని తెలిపారు. రసాయనిక ఎరువులపై అయ్యే ఖర్చు తగ్గించుకోవచ్చని తెలిపారు. వేప సంబంధిత పురుగు మందులు పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయశాఖ సహాయకులు పాల్గొన్నారు.



శ్రీనిధి కళాశాల విజయ దుందుభి



ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీనిధి జూనియర్ కళాశాల విద్యార్థులు నియోజవర్గ స్థాయిలో విజయ దుందుభి మోగించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. ఎంపిసి ప్రథమ సంవత్సరం విభాగంలో 470 మార్కులకు గానూ అజ్మీగా కార్తోష్, యరమల దివ్యశ్రీరెడ్డి, మరింగంటి లక్ష్మీ సాయిశ్రీ 462 మార్కులతో ప్రథమసానంలో నిలిచారన్నారు. ప్రథమ సంవత్సరం బిపిసి విభాగంలో 1440 మార్కులకు గానూ దొంతా ప్రియహన్సిక 433, మార్కులతో డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం, షేక్ కసునుమ 428 మార్కులతో డివిజన్ స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింట్లు పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ ఎ.అనూష 983 మార్కులతో ప్రథమ స్థానంలో బైపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ టి.హిమ బిందు 970 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. మంచి మార్కులు సాధించిన విద్యా ర్థినీ, విద్యార్థులను శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పసమర్తి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ పోట్రు నాగే శ్వరరావు, సెక్రటరీ ఊటుకూరు సుబ్రహ్మణ్యం, శ్రీనిధి కళాశాల కరెస్పాండెంట్ ముత్యాల కిషోర్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపక బందం శుక్రవారం కళాశాలలో అభినందన తెలిపారు.

కెజిబివి విద్యార్థుల హవా



ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల హవా కొనసాగింది. ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో కెజిబివి విద్యాలయ విద్యార్థిని కొలుసు దివ్యశ్రీ 967/1000 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ విద్యాలయం ద్వితీయ సంవత్సరం 87శాతం ప్రథమ సంవత్సరం 95 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఎం.శ్యామల తెలిపారు. ఆదర్శ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఎంపిసి 91శాతం, బైపిసి 82శాతం, సిఇసి 95 శాతం ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరం బైపిసి 69శాతం,ఎంపిసి 57.69శాతం, సిఇసి 62శాతం, ఫలితాలు సాధించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరం 76.6శాతం, రెండో సంవత్సరం 86.3 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తబిత తెలిపారు. ఇక వికాస్ జూనియర్ కళాశాలలో మంచి ఫలితాలు వచ్చాయని ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు.



నాగార్జున కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షా ఫలితాల్లో తిరువూరు నాగార్జున జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ కె.శేషగిరిరావు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గానూ రామడుగు మేఘన, గంటల దీక్షిత 464 మార్కులు సాధించి పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. కొత్తగుండ్ల సాయి మునీష్, సముద్రాల డింపుల్ నికేష్, నారాయణపురపు దుర్గాం జలిదేవి, రాయల స్వప్నిక, రేవల్లి చైతన్య, నిగమాను దుర్గామని శరణ్య, పసుపులేటి కావ్య 463 మార్కులు, బైపిసిలో 440 మార్కులకు గాను టి.నవ్యశ్రీ 424 మార్కులు, సిఇసిలో 500 మార్కులకు గాను బొడెంపూడి శ్రావ్య 440, నన్నపనేని ఐశ్వర్య 419 మార్కులు సాధించిగా 400 మార్కులకు పైగా 106 మంది విద్యార్థులు సాధించారని వెల్లడించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో 1000 మార్కులకుగాను గాదె పావని 984 మార్కులు సాధించి తిరువూరు పట్టణ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. వేమిరెడ్డి సింధు 983 మార్కులు, జె.ప్రవల్లిక 982 మార్కులు పొందటమే కాక, బైపిసి విభాగంలో కంచెపోగు శ్రావణి 983, జె.తేజస్విని 980 మార్కులు సాధించారని, సిఇసి విభాగంలో 1000 మార్కులకు గానూ మారేటి నవ్యశ్రీ 950 మార్కులతో పాటు 900 మార్కులకు పైగా 80 విద్యార్థులు సాధించారని అయన చెప్పారు.

మారుతీ కళాశాల ప్రతిభ



లిఖిత



రాజేష్



నగేష్



నిఖిల్



వర్ష



యశ్వంత్

ప్రజాశక్తి - కోడూరు : ఇంటర్మీడియట్ మార్చి 2024 శుక్రవారం విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో మారుతీ కళాశాల విద్యార్థులు విజయ పరంపర కొనసాగించారు. జూనియర్ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఎంపీసీలో 470 మార్కులకు గాను 454 మార్కులతో పి.నిఖిల్ మండలంలో ప్రథమ స్థానం సాధించాడు. 448 మార్కులతో కె.లిఖిత మండలంలో ద్వితీయ స్థానం సాధించింది. సిఇసి గ్రూప్ నందు నందు 500 మార్కులకు 465 మార్కులతో ఎస్.రాజేష్ మండలంలో ప్రథమ స్థానం సాధించాడు. 459 మార్కుల తో %ఖ%. కె.గణేష్ మండలంలో ద్వితీయ స్థానం సాధించాడు. సీనియర్ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో ఎంపీసీ నందు 1000 మార్కులకు 958 మార్కులతో వి.యశ్వంత్ మండలంలో ప్రథమ స్థానం సాధించాడు. 939 మార్కులతో ఎస్.వర్ష మండలంలో ద్వితీయ స్థానం సాధించింది. సిఇసి గ్రూప్‌లో 1000 మార్కులకు గానూ 926 మార్కులతో జె.హరీష్ గోపి మండలంలో ప్రథమ స్థానం సాధించాడు. 923 మార్కులతో పి.ఇందిర మండలంలో ద్వితీయ స్థానం సాధించింది. ఈ విజయానికి కారకులైన విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపక బృందానికి కళాశాల ప్రిన్సిపాల్ జె.వి.ఎస్.ఎస్ మూర్తి అభినందనలు తెలిపారు.

విజయక్రాంతి విద్యార్థుల విజయభేరి



ప్రజాశక్తి - చల్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో స్థానిక విజయ క్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపర్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ దుట్టా శివరాం ప్రసాద్ తెలిపారు ఆయన అందించిన వివరాల ప్రకారం ఇంటర్మీడియట్ ఎంపిసి ఫస్టియర్‌లో అవనిగడ్డ లావణ్య 470కి 464 మార్కులు సాధించగా గూడవల్లి దివ్య 470 కి 461 మార్కులు సాధించినట్లు చెప్పారు. సీఈసీ ఫస్ట్ ఇయర్ లో దావు సంధ్య 500 కు 479 బోలెమ్ మానస 500 కు 478 మట్ట శ్రీవల్లి 500 కు 475 మార్కులు సాధించారన్నారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో నడకుదిటి నవ్య 1000కి 988 కొలుసు తేజస్వి రమ్య వెయ్యికి 987 మార్కులు సాధించినట్లు తెలిపారు. సిఇసి సెకండియర్ ఫలితాల్లో ముదునూరి సహస్ర 1000కి 965 మార్కులు సాధించార ని తెలిపారు. కళాశాల ఇంటర్మీడియట్లో 98 శాతం ఉత్తీర్ణత సాధించింది అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

బిజెపిని ఓడించి 'ఉపాధి'ని కాపాడుకోవాలి

ఉంగుటూరు : ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపిని దానిని బలపరుస్తున్న పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడిస్తేనే ఉపాధి హామి పథకాన్ని కాపాడుకోవచ్చని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.పవన్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉపాధి హామీ పథకం కార్మికుల సమస్యల పరిశీలనలో భాగంగా మండలంలోని లంకపల్లి గ్రామంలో కార్మికుల ను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కార్మికుల తో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం బిజెపి నిర్వీర్యం చేస్తుంది అని దానికి నిదర్శనమే బడ్జెట్లో నిధులు కోత అని అన్నారు. ఈ పథకానికి మూడు లక్షల కోట్లు అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వం 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు అని దీనిలో కూడా 26 వేల కోట్లు పాత బకాయిలే ఉన్నాయని ఇక మిగిలింది 60 వేల కోట్లు మాత్రమే అన్నారు. గతంలో ఇచ్చిన పలుగు, పార, మంచినీరు, టెంట్, మజ్జిగ, సమ్మర్ అలవెన్సులు తొలగించడం ద్వారా కార్మికుల కు అందాల్సిన వంద రూపాయలను ప్రభుత్వం ఎగనామం పెట్టిందని ఆరోపించారు. కనీసంగా రోజుకు ఆరు వందల కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ జ్యోతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో అద్భుత ఫలితాలు





ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇంటర్ ఫలితాలలో విజయవాడ శ్రీ చైతన్య కళాశాల రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించింది నెంబర్ వన్ స్థానంలో ఉందని శ్రీ చైతన్య ఎగ్జిక్యూటివ్ ఏ జీ ఎం మద్దినేని మురళీ కృష్ణ అన్నారు. నగరంలోని శ్రీ చైతన్య కళాశాలలో శుక్రవారం ఉదయం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎం పి సి విభాగంలో 470 మార్కులకు గాను 466 మార్కులు 5 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. 465 మార్కులు పైన 56 మంది, 460 మార్కులు పైన 860 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 436 మార్కులు తమ విద్యార్థి సాధించినట్లు తెలిపారు. 430 మార్కులు పైన 13 మంది, 430 మార్కులుపైన 180 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. శ్రీ చైతన్య అధ్యాపకుల కృషి, విద్యార్థుల శ్రమ, తల్లి దండ్రుల సహకారం వల్లనే మంచి ఫలితాలు సాదిస్తున్నమని తెలిపారు.

గురుకుల కళాశాలలో ఉత్తమ ఫలితాలు



హారిక



జాహ్నవి

ప్రజాశక్తి - గన్నవరం : వీరపనేని గూడెంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల కళాశాల ఇంటర్మీడియట్ లో 88 శాతం ఫలితాలు సాధించినట్లుప్రిన్సిపాల్ యశోద లక్ష్మి శుక్రవారం తెలిపారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులు 146 మంది హాజరు కాగా 129 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. ఎంపీసీ విద్యార్థిని ఎం.జాహ్నవికి 1000 మార్కులకు గాను 966 మార్కులు సాధించిందన్నారు. కళాశాలలోనే కాక అన్ని గురుకుల పాఠశాలలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అలాగే సీనియర్ బైపీసీలో ఆర్.హారిక 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ప్రథమ సంవత్సరంలో 154 మంది విద్యార్థులు హాజరు కాగా 141 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారనీ, వారి యొక్క ఉత్తీర్ణత 91.5శాతం వచ్చిందన్నారు. వారిలో జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకు గానూ 464 మార్కులు సాధించిన బి.అనూష, విజయనిర్మల అనే విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. జూనియర్ బైపీసీలో 440 మార్కులకు గానూ 430 మార్కులు సాధించిన కే. అమత అనే విద్యార్థిని ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

వీడ్కోలు సభ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో శుక్రవారం రసాయన శాస్త్ర విభాగపు మొదటి సంవత్సర విద్యార్థులచే రెండవ సంవత్సర విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ సంవత్సర విద్యార్థులు వారి అనుభవాలను మొదటి సంవత్సర విద్యార్థులతో పంచుకున్నారు. విశ్వవిద్యాలయ విభాగ్యపతి డాక్టర్ డి రామ్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో మంచి ఉపాధ్యాయులుగా రాణించాలని మంచి పారిశ్రామికవేత్తలుగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై.కె.సుందర కృష్ణ, రసాయన శాస్త్ర విభాగ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పల్సర్ బైక్ ఆవిష్కరణ



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అధునాతన టెక్నాలజీతో రూపొందించిన బజాజ్ ఆటో 150 సీ సీ పల్సర్ బైకును బెంజ్ సర్కిల్ వద్ద గల బజాజ్ షోరూం నందు శుక్రవారం వరుణ్ బజాజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి.సత్య నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్సర్ బైక్ కు సౌకర్యాలు కల్పించి పల్సర్ 150 యు.జీ.గా మార్కెట్లోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు.ఈ బైక్ లో 4- స్ట్రోక్, ఎయిర్ కూల్డ్, క్లోజ్డ్ ఫ్యూయల్ ఇంజక్షన్ సిస్టమ్, 14 హార్స్ పవర్, 13.4 ఎన్.ఎం. టార్క్ అందించగల 5 స్పీడ్ గేర్ బాక్స్ దీని ప్రత్యేకత అన్నారు. ఈ కొత్త పల్సర్ లో 3డి డెకొల్, డిజిటల్ బ్లూ టూత్, ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, కాల్ మేనేజ్మెంట్, యు ఎస్ బి చార్జింగ్ పోర్ట్, నోటిఫికేషన్ వంటి ఫీచర్స్ ఉన్నాయని అన్నారు.సింగిల్ డిస్క్ ఎక్స్ షోరూం ధర రూ.1,12,301,గా నిర్ణయించారని తెలిపారు.ట్విన్ డిస్క్ ధర 1,16,237గా నిర్ణయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బజాజ్ ఆటో ఏరియా మేనేజర్ సదట్ భాషా, వరుణ్ బజాజ్ షోరూం సి ఇ ఓ పద్మజ , వరుణ్ బజాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన విగ్రహా ప్రతిష్టా

ప్రజాశక్తి - ఘంటసాల : తూర్పు లంకపల్లి గ్రామంలో సుమారు రూ.30 లక్షలతో నిర్మించిన నూతన దేవాలయంలో శ్రీ లక్ష్మీ నారసింహస్వామి, అమతలింగం, సీతాలక్ష్మణ హనుమంత్ సమేత శ్రీరాముల వారి నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు అడుసుమిల్లి హేమచంద్రరావు ఆధ్వర్యంలో నూతన విగ్రహాల ప్రతిష్టా కన్నుల పండుగగా జరిగింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రెండువేలకు పైగా యాత్రికులకు అన్నదానం చేశారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

అన్నసమారాధన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పేదలకు అన్నసమారాధన కార్యక్రమం శుక్రవారం అజిత్‌సింగ్ నగర్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి, కళ్ళే జయదుర్గ, మేఘవాణి పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకుడు బుద్దా వెంకన్న పాల్గొని పేదలకు అన్నసమారాధన నిర్వహించారు. బుద్దా వెంకన్న మాట్లాడుతూ స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదిన క్రమం తప్పకుండా గత 29 నెలల నుండి పేదలకు సింగ్‌నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో చందన సురేష్, ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ప్రజాశక్తి - విస్సన్నపేట : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు సమయంలో తట్టుకోలేక కొండపుర్వ గ్రామానికి చెందిన బాణావత్తు దానమ్మ మనస్థాపంతో మృతిచెందటంతో ఆమె కుటుంబ సభ్యులకు శు క్రవారం ఆర్థికసాయం అందజేశారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా పరామర్శించి మృతుడి కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల చెక్కును నారా భువనేశ్వరి అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి కొలికిపూడి శ్రీనివాసరావు, కొలికపూడి సతీమణి మాధవి, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

సమావేశం


ప్రజాశక్తి - పెనమలూరు : పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం కానూరులోని ధనేకుల మురళీమోహన్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ధనేకల మురళి గారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి పాల్గొని పార్టీ నాయకులకు తగు సూచనలు సలహాలిచ్చారు. జరగబోయే నామినేషన్ ప్రక్రియ, ప్రచార కార్యక్రమాల గురించి చర్చించి తగు సూచనలు చేశారు. బూత్‌ల ఏజెంట్లని నియమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిసేల సుబ్రహ్మణ్యం, పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సొంటి నాగరాజు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకటరత్నం పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి ప్రశాంతంగా నిర్వహించాలి

పమిడిముక్కల : ఈనెల 14వ తేదీన జరగబోవు అంబేద్కర్ జయంతిని ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎన్నికల కోడ్ అమలు ఉన్నందువలన మైక్ సౌండ్లు ఎక్కువగా చేయవద్దని పౌలుముక్కల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పమిడిముక్కల పోలీస్ స్టేషన్లో పెద్దలకు అవగాహన కల్పించారు. మంటాడ లంకపల్లి తాడంకి కష్ణాపురం తదితర గ్రామాల నుండి వచ్చిన పెద్దలకు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

విశ్వ భారతి కళాశాల, శ్రీలక్ష్య ఐఐటి అకాడమీ విజయఢంకా





ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పరీక్షలు ఏవైనా, జాతీయస్థాయి కావచ్చు రాష్ట్రస్థాయి కావచ్చు వరుస విజయాలతో ఎవ్వరికి అందని ఫలితాలతో శ్రీలక్ష్య విజయభేరి మోగిస్తోంది. మొన్న ఆల్ ఇండియా స్థాయిలో జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటి, నేటి ఇంటర్ ఫలితాల్లోనూ తన స్థాయి ఏమిటో మరోసారి నిరూపించుకుంది. సీనియర్ ఎంపిసిలో టౌన్ ఫస్ట్ 986/1000 మార్కులను ఇద్దరు విద్యార్థులు కె.అనురాధ, పి.హర్షిత్ కుమార్ సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో 9 మందికి 975/1000పైగా మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఏడుగురు విద్యార్థులు 450/470పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.

'జెఆర్‌సి' విజయఢంకా


ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జెఆర్‌సి విద్యాసంస్థలు విజయఢంకా ముగించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. జూనియర్ ఎంపీసీ ఫలితాల్లో టౌన్ ఫస్ట్ కవిత 464/470, టౌన్ సెకండ్ పి.గాయత్రి శ్రీ 462/470, టౌన్ థర్డ్ ఎం కిరణ్ కుమార్ 461/470, డి వశిష్ట ఆర్య 461 / 470, టౌన్ ఫోర్తూ కె అంజలి 460/ 470, టౌన్ ఫిఫ్త్ 459/470 బి.నిఖిత, ఎస్ ప్రియాంక, నేహా శ్రీ, పి శరణ్య సాయి, టి రాకేష్, డి హర్షవర్ధన్, ఆర్ మెర్సి. జూనియర్ బైపిసి లో టౌన్ ఫస్ట్ ఎస్ శ్రావణి 429/440, టౌన్ సెకండ్ సుధా సాహ 422/440, సీనియర్ బైపిసి లో టీవీఎస్ కష్ణ సౌమ్య 986/1000 టౌన్ ఫస్ట్, వి సాయి రోహిణి 984/1000 టౌన్ సెకండ్, సీనియర్ ఎంపీసీలో జి.సాంస్కృతి 984/1000, పీ కీర్తి 984/1000, పి.కృష్ణ చేతన్ 984/1000, జూనియర్ ఇంటర్ సీఈసీ లో వై మేఘన 466/ 500 టౌన్ సెకండ్, జూనియర్ ఎం ఇ స లో వై జెస్సికా 426 /500 టౌన్ ఫస్ట్, సీనియర్ ఎన్ఈసీలో పి నరేంద్ర 926 / 1000 టౌన్ ఫస్ట్, సీనియర్ సీఈసీ లో ఎస్ రామానుజులు కాలేజీ టాపర్ 905 / 1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. లైఫ్ స్కిల్స్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ జగ్గయ్యపేట విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎన్.టోనీ 472/500 ఎల్ఎమ్అండ్‌డిటి, కె శైలజ 458/500, ఎం పి హెచ్ డబ్ల్యు, పి రాణి 456/500 ఎం ఎల్ టి ఫలితాలలో నియోజకవర్గస్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ ఫలితాలు సాధించారని కళాశాల యాజమాన్యం తెలిపారు. కళాశాల చైర్మన్ రంగాపురం. నరసింహారావు, సెక్రటరీ, కరెస్పాండంట్ పెనుగొండ. వెంకట రాజీవ్ తదితరులు వివరాలు తెలిపారు.








త్రివేణి విజయ పరంపర








ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇంటర్ ఫలితాలలో త్రివేణి కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ బి.సీతారామిరెడ్డి తెలిపారు. పటమటలోని కళాశాల కాన్ఫరెన్స్‌హాల్ నందు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిసి సీనియర్ ఇంటర్‌లో పి.లహరి 1000 మార్కులకుగాను 972 మార్కులు, పి.కావ్య 970 మార్కులు, ఎంఇసిలో వి.అనూష 958 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో ఎస్.కె. ముస్కాన్ 470 మార్కులకుగాను 463 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంఇసిలో పి.జ్యోత్స్న 485 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ సిఇసిలో ఎ.సాయి మనోజ్ఞ 473 మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యధిక మంది మంచి మార్కులు సాధించారన్నారు. మ్యాథ్స్‌లో 75 మార్కులకుగాను 75 మార్కులు 18 మంది, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో 60 మార్కులకుగాను 60 నూరుశాతం మార్కులు తమ విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను , అధ్యాపకులను కళాశాల డైరెక్టర్లు శ్రీధర్, వి.సాంబిరెడ్డి, క్యాంపస్ ఇన్‌ఛార్జిలు పుష్పలత, విజయలక్ష్మీ, శ్యామలను అభినందించారు.

'గోసలైట్స్' విద్యార్థుల ప్రతిభ




విజయవాడ : శ్రీగోసలైట్స్ జూనియర్ కళాశాలకు చెందిన బైపిసి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ విద్యార్థిని అలూరు కిరణ్మయి 990/1000 మార్కులతో రాష్ట్రంలో సెకండ్ టాప్ మార్క్స్, కృష్ణా జిల్లాలో ఫస్ట్ టాప్ మార్క్స్ సాధించింది. జూనియర్ ఇంటర్ విద్యార్థిని ఇంజమూరి హరిచందన 435/440 మార్కులతో రాష్ట్రంలో సెకండ్ టాప్ మార్క్స్, కృష్ణాజిల్లాలో సెకండ్ టాప్ మార్క్స్ సాధించింది. విద్యార్థులంతా మంచి ఫలితాలు సాధించారు. ఈ వివరాలు గోసలైట్స్ చైర్మన్ నరేంద్రబాబు మాట్లాడుతూ వెల్లడించారు.

కెవిఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇంటర్ పరీక్షా ఫలితాలలో నగరంలోని కెవిఆర్ అకాడమి డే స్కాలర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని కళాశాల చైర్మర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో తమ విద్యార్థిని సలోని కుమారి 470 మార్కులకు గానూ 464 మార్కులు, మోహన సాత్విక 470 మార్కులకుగాను 459 మార్కులు, సాధించినట్లు తెలిపారు. బైపిసి విభాగంలో లోహిత్ 470 మార్కులకుగాను 458 మార్కులు, జుహీ ప్రణవ్ 456 మార్కులు, హర్షిత్ 455 మార్కులు, నవదీప్ 369 మార్కులు, షణ్ముఖ్ 432 మార్కులు, జస్విని 427 మార్కులు, హర్షిణి 427 మార్కులు, సాధించినట్లు తెలిపారు.





60 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - మైలవరం : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో మైలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల 60 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సరళకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 53శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం సిఇసిలో 500 మార్కులకు గానూ ఎం.పావని 472 మార్కులు, ఎంపిసిలో హరీష్ 470కి 420, ద్వితీయసంవత్సరం ఎంపిసిలో బి.వాసవి 1000 మార్కులకు గానూ 923 మార్కులు, సిఇసిలో ఎన్.హవీలా 1000 మార్కులు గానూ 923, ఒకేషనల్ గ్రూపులో బి.నాగరాజు 1000 మార్కులకు గానూ 679 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానం సాధించినట్లు ఆమె తెలిపారు. ప్రథమస్థానం సాధించిన విద్యార్థులను కళాశాల సిబ్బంది విద్యార్థులు అభినందించారు. సప్లమెంటరీ, బెటర్మెంట్ పరీక్షలు మే నెలలో ఉంటాయని ఫెయిల్ అయిన విద్యార్థులు కోసం స్పెషల్ క్లాసులు తీసుకోవడం జరుగుతుందన్నారు.

వరుస విజయాలతో నందిగామ చైతన్య





ప్రజాశక్తి - నందిగామ : ఇంటర్మీడియట్లో 990/1000 మార్కులతో నందిగామలోనే ఎవ్వరికి అందని మార్కులతో మొదటి స్థానంతో పాటు మొదటి పది స్థానాలను కైవసం చేసుకుంది చైతన్య. మొదటి సంవత్సరం ఫలితాల్లో నలుగురు విద్యార్థులు 465/470 మార్కులు సాధించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం మాట్లాడుతూ ఇంత గొప్ప విజయాలకు కారకులైన విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపక బందానికి హదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. బాణసంచా కాలుస్తూ, కేరింతలు కొడుతూ విద్యార్థిని విద్యార్థులు విజయాన్ని అత్యంత ఉత్సాహంతో వేడుక నిర్వహించుకున్నారు.

మోడరన్ అకాడమీ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఇంటర్ పరీక్షా ఫలితాలలో సీనియర్, జూనియర్ ఇంటర్‌లో మోడరన్ అకాడమి విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారని ప్రిన్సిపాల్ కె.వి.సునీల్ చంద్ తెలిపారు. మొగల్ రాజపురంలోని మోడరన్ అకాడమి నందు శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఎంఇసి విభాగంలో మోడనర్ అకాడమి విద్యార్థి సిహెచ్.సంజన 977 మార్కులు సాధించినట్లు తెలిపారు. జి.వి.ఎ. శ్రీవాత్సవ్ 971 మార్కులు, ఎ.మిశ్రీత 967 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరచారని తెలిపారు. అలాగే సీనియర్ ఇంటర్‌లో మోడరన్ అకాడమి విద్యార్థులు 92.8 శాతం ఉత్తీర్ణత సాధించగా జూనియర్ ఇంటర్‌లో 89.5 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులలో మోడరన్ అకాడమి విద్యార్థులు అధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. గత 38 సంవత్సరాలుగా మోడరన్ అకాడమి చైర్మన్ సుంకర పాపారావు ఆధ్వర్యంలో కామర్స్ విద్యలో అసాధారణమైన ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.


సిహెచ్.సంజన


శ్రీవాత్సవ్


ఎ.మిశ్రీత

శారద విద్యా సంస్థల విజయకేతనం


ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఇంటర్ పరీక్షా ఫలితాల్లో మొగల్‌రాజపురంలోని శారద విద్యా సంస్థల విద్యార్థులు ఘన విజయం సాధించారని శారద విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వై.రమేష్‌భాబు తెలిపారు. మొగల్‌రాజపురంలోని కళాశాల కాన్ఫరెన్స్‌హాల్‌లో శుక్రవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపిసి విద్యార్థులు యస్. యామిని 470 మార్కులకుగాను 466 మార్కులు, కె.జాన్ మార్లిటో 465 మార్కులు, డి.మాధురి 465 మార్కులు, జి.రసజ్ఞ 465, ఎ.నాగసాయి 464, జి.తేజస్విని 464, పి.సాయి వర్ణ 464, వై.హర్ష నందన వెంకట సంతోష్ 463 మార్కులు, కె.రోహిత్ 464 మార్కులు సాధించారన్నారు. జూనియర్ బైపిసి విభాగంలో యస్.జాహ్నవి 440 మార్కులకుగాను 435 మార్కులు, బి.సింధు 433, సి.హెచ్.శ్రీరామ్ 430, కె.యశిత 430, బి.అనన్య 429, సి.హెచ్.బ్రాహ్మణి 428 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విద్యార్థులు సిహెచ్.శ్రీరామ్ సంజీవ్ -1000 మార్కులకుగాను 987, టి.నాగభారతి 987, కె.నవ్య చంద్రిక 987, సి.హెచ్.శ్రావణి 987, మనస్వి దుర్గా 986, టి.లక్ష్మీ తేజస్విని 984, మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో ఎ.మధు మేఘన 1000 మార్కులకు గానూ 989, ఎం.లావణ్య 987, ఆర్.సింధుశ్రీ 982, బి.తేజస్వి మోహన 980, యం.చిన్మయి 980 మార్కులు సాధించారని తెలిపారు. శారద విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వై.శారదాదేవి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులను సొంత విద్యార్థులలుగా మంచి శిక్షణ అందించామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను శారద విద్యాసంస్థల జనరల్ మేనేజర్ జి.వి.రావు, అభినందించారు.


యామిని


కె.జాన్


డి.మాధురి


రసజ్ఞ


నాగసాయి


తేజస్వి

'శ్రీ శ్రీనివాస గ్రావిటీ' విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో నగరంలోని శ్రీ శ్రీనివాస గ్రావిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని డైరెక్టర్స్ డాక్టర్ పరుచూరి శ్రీనివాసరావు, డాక్టర్ పరుచూరి నీలిమ తెలిపారు. మొగల్‌రాజ పురంలోని విద్యా సంస్థ ప్రాంగణంలో ప్రతిభావంతులైన విద్యార్థుల అభినం దన సభ శు క్రవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ విద్యార్థులు ఫస్టియర్‌లో ఎంపిసిలో 470 మార్కులకుగాను పరుచూరి లిపి 465 మార్కులు, మరో విద్యార్థిని కామినేని ప్రజ్ఞ 465 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలోనే అత్యధిక మార్కులు సాధించారన్నారు. 460 మార్కులుపైన 10 మంది విద్యార్థులు, 450 మార్కులు పైన 34 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. బైపిసిలో 440 మార్కులకుగానూ 430 మార్కులు దాటిన వారు ఆరుగురు విద్యార్థులు ఉన్నారన్నారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎ.గోపీచంద్ 1000 మార్కులకు గానూ 983 మార్కులు, దుర్గారావు 981 మార్కులు సాధించారన్నారు. ఇటీవల విడుదలైన ఐఐటి జెఈఈ ఫలితాలలో కూడా తమ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శనివారం
13 ఏప్రిల్ 2024


కంకిపాడులో నగదు పట్టివేత



ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు ఎస్ఐ 1, 2 సందీప్, తాతాచర్యులు సిబ్బంది స్థానిక బస్‌స్టాండ్ సమీపంలోని లాక్ రోడ్డులో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రొయ్యూరు గ్రామం తోట్లవల్లూరు మండలంకు చెందిన లుక్కా రాజేష్ వద్ద ఉన్న సుమారు రూ.8.98 లక్షలకు సరైన బిల్లులు, పత్రాలు చూపకపోవడంతో సీజ్ చేసి రిటర్నింగ్ ఆఫీసర్ అందించారు.

ప్రజలపై భారాలు మోపే వారిని సాగనంపండి

సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు



ఇంటి పన్ను ప్రతులను దహనం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: వివిధ రూపాల్లో ప్రజలపై భారాలు మోపుతున్న పాలకులను ఇంటికి సాగనంపాల్సిన సమయం వచ్చిందని సిపిఎం సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. శుక్రవారం 62వ డివిజన్ పటేల్ నగర్, సుందరయ్య నగర్‌లో ఇంటింటికీ పాదయాత్ర చేస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ మోడీ, జగన్ ప్రభుత్వాలు నాలుగు సంవత్సరాల నుండి ఇంటిపన్ను అధికంగా పెంచుతున్నాయని, ఏప్రిల్ 1న 15శాతం ఇంటి పనులు పెంచడం దారుణమని అన్నారు. నాలుగు సంవత్సరాల నుండి ఇంటి పన్ను అధికంగా వసూలు చేస్తున్నారని పేదలపై భారం అధికంగా మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్తి విలువను బట్టి ఇంటి పన్ను విధిస్తున్నారని దానిని బిజెపి ప్రభుత్వం తీసుకువస్తే టిడిపి జనసేన, వైసిపి మద్దతు పలుకుతున్నాయని, సామాన్యుడు ఎలా జీవించాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి మీటర్లు పెడితే అనేక ఇబ్బందులకు గురవుతారని, ఇంటి పన్ను ఎన్నికల సమయంలో కూడా వదలకుండా బాదుతున్నారని అభివృద్ధి అంటే ఇదేనా అని ప్రశ్నించారు. యువత ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై అనేకసార్లు పోరాటాలు చేసి ప్రజలకు అండగా ఉన్న సిపిఎం, వామపక్ష నేతలను అసెంబ్లీకి పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, అధ్యక్షులు కె.దుర్గారావు ఎస్‌కె పేరు డివైఎఫ్ఐ నాయకులు నాగేశ్వరరావు ఎం.బాబూరావు, సిఐటియు నాయకులు సిహెచ్.శ్రీనివాసరావు, ఝాన్సీ, నాయకులు సాంబిరెడ్డి పి.ప్రసాద్, పి.కృష్ణ, పిచ్చమ్మ, కమల, జమలమ్మ, ఎల్.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

ప్రజాశక్తి-చల్లపల్లి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు పిలుపునిచ్చారు. స్థానిక గుంటూరు బాపలయ్య భవనంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు ప్రజాస్వామ్యం అరాచక పాలకుల కబంధహస్తాల్లో బందీగా మిగిలిపోయిందని విచారం వ్యక్తం చేశారు. నేడు దేశంలో, రాష్ట్రంలో పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయన్నారు. పేదవాడికి అవసరమైన నిత్యావసర వస్తువులు ధరలు పెరిగాయన్నారు. నిరుద్యోగం పెరగడంతో యువత చెడు అలవాట్లకు బానిసై జీవితం నాశనం చేసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే నిరుద్యోగం నిర్మూలిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయని అన్నారు. అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పి ప్రజా సొమ్మును దళారులకు



సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి నరసింహారావు

దోచిపెడుతుందని విమర్శించారు. నేడు ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అయిందని ఆవేదన వెల్లిబుచ్చారు. దౌర్జన్యాలు దోపిడీలు అధికమయ్యాయని విచారం వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో ఎన్డీఏ కూటమిని ఇంటికి పంపించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు, కోసూరు శివ నాగేంద్రం, జిల్లా కార్యవర్గ సభ్యులు యద్దనపూడి మధు, సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

వైసిపి 'గడపగడపకూ సంక్షేమం'

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమం అందిందని, పల్లె పల్లేనా అభివృద్ధి అడుగులు వేసిందని వైసిపి మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కష్ణమూర్తి (కిట్టు) పేర్కొన్నారు.శ ుక్రవారం ఆయన మచిలీపట్నం మండలం పాతేరు, కోన గ్రామాల్లో గడపగడపకు సంక్షేమం గూర్చి గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ సమర్థవంతమైన సంక్షేమ పాలన ముఖ్యమంత్రి అయిదేళ్ల పాలన కాలంలో చేశారన్నారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా పథకాలు అమలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో చిర్ల రమాదేవి, నారాయణ పాల్గొన్నారు. **పెదపారుపూడి:** పెదపారుపూడి మండలం యలమర్రు గ్రామంలో మన ఇంటికి మన కైలే కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పాల్గొని ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసిపి మండల కన్వీనర్ గోళ్ల సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ వెలగల పద్మ, పిఎసిఎస్ అధ్యక్షుడు మూల్పూరి నరేంద్ర పాల్గొన్నారు.

బహుజనులకు రాజ్యాధికారం ఇవ్వాల్సిందే : జ్యోతి


ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: బహుజనులకు రాజ్యాధికారం వచ్చినప్పుడే ఆర్థిక అసమానతలు తొలగి సమసమాజ స్థాపన జరుగుతుందని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కె గార్డెన్స్‌లోఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు ప్రధాన పార్టీలు పోటీ చేస్తున్నాయని, వీటిలో రెండు అగ్రకుల కుటుంబ ప్రాంతీయ పార్టీలు పాలిస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బహుజనుల అభివృద్ధికి ప్రతిఒక్కరూ బీఎస్పికి ఓటు వేసి రాజ్యాధికారం సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమన్వయకర్త జె పూర్ణచంద్రరావు, జిల్లా అధ్యక్షుడు పెగ్గం ప్రసాద్, మచిలీపట్నం ఎంపి అభ్యర్థి దేవరపల్లి దేవమణి, ఎమ్మెల్యే అభ్యర్థులు సౌదాడ బాలాజీ, గుంటూరు నాగేశ్వరరావు, గుడివాడ బోసుబాబు, బాబూ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




వీరెక్కడ ?



బాలవర్ధనరావు



దాసరి జయరమేష్



పొట్లూరి వరప్రసాద్



వంగవీటి రాధా

- **పొట్లూరి, దాసరి సోదరులు కనుమరుగు**
- **పోటీకి దూరంగా రాధా**

గత సాధారణ ఎన్నికల సమయంలో అనూహ్యంగా తెరపైకి వచ్చిన పలువురు ప్రముఖుల పరిస్థితి ఇప్పుడేమిటనేది ఆసక్తికరంగా మారింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టి రామారావుతో సుదీర్ఘ కాలంపాటు అత్యంత సన్నిహితంగా ఉండి చివరికి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరితో విసుగు చెందిన దాసరి జై రమేష్ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో టిడిపి నుండి వైసిపిలో చేరారు. గన్నవరం ప్రాంతానికి చెందిన జై రమేష్‌తోపాటు ఆయన సోదరుడు, మాజీ ఎంఎల్ఎ దాసరి బాలవర్ధన్‌రావు కూడా టిడిపికి రాజీనామా చేసి వైసిపిలోకి వెళ్లారు. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానానికి పారిశ్రామికవేత్తగా ఉన్న జై రమేష్‌ను వైసిపి తరపున బరిలో దించుతారని వార్తలు వచ్చాయి. కానీ విజయవాడ ఎంపి సీటు ఇవ్వలేదు. జై రమేష్ రాజ్యసభ సీటునే కోరారని, అందుకు జగన్ హామీ ఇచ్చారని అప్పట్లో ప్రచారం జరిగింది. దీంతో దాసరి జై రమేష్, దాసరి బాలవర్ధనరావు కనుమరుగయ్యారు. వైసిపి కార్యక్రమాల్లో పాల్గొన్న పరిస్థితే లేదు. రాజకీయాలకు దూరంగా ఉన్నారు. జై రమేష్ హైదరాబాద్‌లో ఉంటూ తన వ్యాపారాలకే పరిమితంకాగా, బాలవర్ధనరావు తన స్వగ్రామం ఆముదాలపల్లిలోనే ఉంటున్నారు. అయితే దాసరి జై రమేష్ స్థానంలో అప్పట్లోనే అనూహ్యంగా విజయవాడ ఎంపి అభ్యర్థిగా తెరపైకి వచ్చిన మరో పారిశ్రామికవేత్త, సినీ నిర్మాత పొట్లూరి వరప్రసాద్ కూడా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గత ఎన్నికల్లో బరిలోకి దిగిన పొట్లూరి... టిడిపి అభ్యర్థి కేశినేని నాని చేతిలో ఓటమిపాలయ్యారు. గత ఐదేళ్లలో ఆయన విజయవాడకు వచ్చిన సందర్భాలను వేళ్లపైనే లెక్కించవచ్చు. హైదరాబాద్‌లోనే ఉంటూ అప్పుడప్పుడూ కేశినేని నానిపై విమర్శలు చేయడం తప్ప మరే సందర్భాలలోనూ ఆయన వైసిపి కార్యక్రమాల్లో కనిపించలేదు. క్రమంగా ఆయన కూడా రాజకీయాలకు నుండి కనుమరుగయ్యారు.

అలాగే మాజీ ఎంఎల్ఎ, వంగవీటి మోహన రంగా తనయుడు రాధాకృష్ణ గత ఎన్నికలకు కొద్దిరోజుల ముందు టిడిపిలో చేరారు. 2019 జనవరిలో వైసిపికి రాజీనామా చేసిన ఆయన ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలోకి వెళ్లారు. అప్పట్లో వైసిపి అధినేత జగన్ వైఖరిపై నిప్పులు చెరిగి ఆ పార్టీని వీడిన ఆయన తన ప్రధాన అనుచరులు, ఒకరిద్దరు నగర కార్పొరేటర్ల కలిసి వెళ్లి చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. కానీ 2019 ఎన్నికల్లో ఆయన టిడిపి తరపున పోటీ చేయడంలేదు. అంతేగాక రాష్ట్రంలో టిడిపి ఓటమి తర్వాత ఆ పార్టీ నిర్వహించిన కార్యక్రమాల్లోనూ ఆయన పెద్దగా కనిపించలేదు. లోకేష్ పాదయాత్ర విజయవాడ మీదుగా సాగిన సమయంలోనూ నామ్‌కే వాస్తేగా ఆయనను కలిసి వెళ్లిపోయారు. పాదయాత్రలో ఆయనతోపాటు మాత్రం నడవలేదు. వచ్చే ఎన్నికల్లో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఏదో ఒక స్థానం నుండి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా ఇప్పటికే టిడిపి, జనసేన పార్టీలు ఈ రెండు జిల్లాల్లోని అన్ని స్థలాలకు తమ తమ అభ్యర్థులను ప్రకటించేశాయి. దీంతో ఆయన ఈసారి ఎన్నికల్లోనూ పోటీ చేయడంలేదని స్పష్టమవుతోంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నుండి గత ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ ఎంఎల్ఎ జలీల్‌ఖాన్ కుమార్తె షబానా కతూన్ కూడా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. పశ్చిమ సీటును ఈసారి బిజెపికి ఇవ్వడంతో జలీల్‌ఖాన్‌కు టిడిపి తరపున పోటీలో దిగేందుకు అవకాశం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో షబానా కతూన్ కూడా వచ్చే ఎన్నికల్లో ప్రచారానికి కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. తిరువూరు నుండి 2019 ఎన్నికల్లో ఎంఎల్ఏగా గెలుపొందిన రక్షణనిధి ఈసారి టికెట్ రాలేదు. దీంతో ఆయన టిడిపిలోకి వెళతారని ప్రచారం జరిగింది. అయితే ఏపార్టీలోనూ చేరకుండా తాత్కాలికంగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

- ఎం.బి.నాథన్

ముస్తాబాదలో సిపిఎం అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న కళ్లం వెంకటేశ్వరరావుకు ఓట్లు వేసి అండగా నిలవాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు కైలే ఏసుదాసు కోరారు. శుక్రవారం మండలంలోని ముస్తాబాదలో సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొండ ప్రాంతంలో ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇప్పించామని తెలిపారు. మట్టి పని కార్మికులు, వ్యవసాయ కూలీల సమస్యలపై పని చేశామని గుర్తు చేశారు. ఏసుదాసు మాట్లాడుతూ దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టి మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసీపీ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎందుకు మద్దతు ఇస్తున్నాయో చెప్పాలన్నారు. ప్రస్తుతం ఉన్న రాజ్యాంగాన్ని మార్చి మనువాద రాజ్యాంగాన్ని తెస్తామని బహిరంగంగా చెబుతున్న బిజెపిని ఓడించడానికి దేశ వ్యాప్తంగా 300కు పైగా స్థానాల్లో ఇండియా వేదిక అభ్యర్థులు



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కళ్లం వెంకటేశ్వరరావు

ముఖాముఖి తలపడుతున్నారని చెప్పారు. ఎన్నికల బాండ్ల రూపంలో వేల కోట్ల రూపాయలు అక్రమార్జన చేసి ఆ డబ్బుతో ఎంపిలు, ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. వామపక్ష పార్టీలు ఇందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, అంగన్వాడీ, ఆశ, మిడ్ డే మీల్స్ ఉద్యమాలకు అండగా నిలిచిన అభ్యర్థి వెంకటేశ్వరరావుకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళ్లం రాంబాబు, కె.కోటయ్య, నాగరాజు, అరుణ్ పాల్గొన్నారు.


ఈవీఎం ర్యాండమైజేషన్ పరిశీలన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): పకడ్బందీ ప్రణాళికతో శాస్త్రీయంగా తొలి విడత ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు కృష్ణాజిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో గల ఈవీఎం గోడౌన్‌ను సందర్శించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పరిశీలించారు. పారదర్శక ఎన్నికల నిర్వహణలో భాగమైన ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఆన్లైన్లో తొలి విడత ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు, ఈ డేటా ఆధారంగా వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంలను కేటాయించినట్లు తెలిపారు. ఆయా నియోజకవర్గాలకు కేటాయించబడిన నెంబర్లు గల ఈవీఎంలను స్కానింగ్ చేసి తగిన భద్రతతో ఆయా నియోజకవర్గాలకు తీసుకువెళ్లవలసి ఉంటుందని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ ప్రక్రియలో ఒక నియోజకవర్గానికి వెళ్లవలసిన ఈవీఎం మరో నియోజకవర్గానికి వెళ్లిందనే గందరగోళం లేకుండా, ఎలాంటి పొరపాట్లు జరగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, ఈవీఎంల నోడల్ అధికారులు డిపిఓ ఎస్‌వి. నాగేశ్వర నాయక్, ఏడి మార్కెటింగ్ నిత్యానందం, ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్ పాల్గొన్నారు.


ముగ్గురు మంత్రులను అందించిన నందిగామ

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ నియోజకవర్గం నుంచి గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో ముగ్గురు మంత్రులుగా పనిచేశారు. ముక్కపాటి వెంకటేశ్వరరావు, వసంత నాగేశ్వరరావు, దేవినేని వెంకట రమణ మంత్రులుగా పనిచేసిన విషయం తెలిసిందే. వీరు ముగ్గురు నందిగామ నియోజకవర్గం నుండి పోటీ చేసి మంత్రులయ్యారు. మెట్ట ప్రాంతమైన నందిగామ నియోజకవర్గం అభివృద్ధిలో పైముగ్గురు మంత్రుల పాత్ర ఎంతో ఉంది. రక్షిత తాగునీటి, సాగునీటి ఎత్తిపోతల పథకాలు, డొంక రోడ్ల అభివృద్ధికి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, వైద్యశాలలు, విద్యా సంస్థల ఏర్పాటుకు వీరు కృషి చేశారు. నందిగామ మండలం కేతవీరునిపాడు గ్రామానికి చెందిన ముక్కపాటి వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచ్‌గా, సమితి అధ్యక్షుడుగా పని చేశారు. 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎంఎల్ఎ అయ్యారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి 1983లో నందిగామ నుండి, 1985లో జగ్గయ్యపేట నుండి పోటీ చేసి ఓడిపోయారు. 1989లో మళ్లీ నందిగామ నుండి పోటీ చేసి చెన్నారెడ్డి మంత్రి వర్గంలో మార్కెటింగ్ శాఖ మంత్రి అయ్యారు. 1996 అక్టోబరు పదో తేదీన ఆయన మృతి చెందారు.



దేవినేని వెంకటరమణ



ముక్కపాటి వెంకటేశ్వరరావు



వసంత నాగేశ్వరరావు

నందిగామ మండలం ఐతవరం గ్రామానికి చెందిన వసంత నాగేశ్వరరావు 25 ఏళ్లకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యారు. 1972లో 26వ యేటా ఎంఎల్ఎ అయ్యారు. జై ఆంధ్రా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. 1981లో సమితి అధ్యక్షుడుగా ఉన్న వసంత నాగేశ్వరరావు, ఆతర్వాత ఎన్‌టిఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. 1983, 1985లో టిడిపి అభ్యర్థిగా గెలుపొందిన ఆయన ఎన్‌టిఆర్ మంత్రి వర్గంలో హోం, వ్యవసాయ శాఖల మంత్రిగా పనిచేశారు. 1989లో తెలుగుదేశం పార్టీ నుండి బయటకు వచ్చి తెలుగునాడు పార్టీని స్థాపించారు. కొద్ది రోజులకే కాంగ్రెస్‌లో చేరి జగ్గయ్యపేట నుండి, 2004లో నందిగామ నుండి పోటీ చేసి ఓడిపోయారు. 2005లో కెడిసిసి బ్యాంకు, ఆప్కాబ్ చైర్మన్ అయ్యారు. ఆప్కాబ్‌కు ఉపాధ్యక్షుడుగా కూడా పనిచేశారు. రాజకీయ పాలన రంగాల్లో ఎంతో అనుభవం ఉంది. గ్రామ స్థాయి రాజకీయాలతో సంబంధం లేకుండా నేరుగా ఎంఎల్ఎగా ఎన్నికైన నాయకుడు దేవినేని వెంకట రమణ. కంచికచర్లకు చెందిన రమణ 1994 ఎన్నికల్లో టిడిపి తరపున ఎంఎల్ఎగా ఎన్నికై నియోజకవర్గ ప్రజలతో మమేకమై నిధులు తీసుకువచ్చి నాలుగేళ్లలో అభివృద్ధి చేశారు. 1998లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనను మంత్రిని చేశారు. ప్రాథమిక విద్యాశాఖ మంత్రిగా కొద్ది నెలలే పని చేసినప్పటికీ విద్యా రంగంలో పలు సంస్కరణలు చేశారు. 1999 జూన్ 4న హైదరాబాద్‌కు వెళ్తుండగా జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందారు. కంచల, వేదాద్రి ఎత్తిపోతల పథకాలకు ఆయన శ్రీకారం చుట్టారు.

కవి గళం

అదిగో ఎన్నికలు

వస్తున్నాయి వస్తున్నాయి
అదిగదిగో వస్తున్నాయి
ఎందరో నాయకుల తలరాతలు మార్చగ
ఈ దేశభవితకు కొత్తఊపిరి పోయగ
వస్తున్నాయి ఎన్నికలొచ్చేస్తున్నాయ్
ప్రజల కోసం ప్రజల చేత
ఎన్నుకోబడిన ప్రజాస్వామ్య దేశంలో
నైతిక విలువలకు పట్టంకడతాం
నిబద్ధతతో పని చేస్తాం
అని.. మాటల గారడీ చేస్తూ
అరచేతిలో స్వర్గం చూపిస్తూ
రంగులు మార్చే నాయకుల
ఆశలకు ఊపిరిపోస్తూ
వస్తున్నాయి ఎన్నికలొచ్చేస్తున్నాయ్
ప్రజాస్వామ్యానికి
తూట్లు పొడుస్తున్నవారిని
ఏమీ చేయలేక చేతకాక
మౌనంగా ఉండలేక
గట్టిగా మాట్లాడలేక
సతమతమవుతున్న
ఎందరో ఎందరెందరో
విద్యాసాహితీ సామాజిక వేత్తల
ఉదాసీనతకు సాక్షిగా
వచ్చేస్తున్నాయి... కానీ
నైతికత నిబద్ధతతో ఉండే నేతలారా
చేతులారా అవకాశం
పాడుచేసుకోకండి
ఇదే తరుణం ఇదే అవకాశం
అని భావించి ముందుకు రండి
ఓటు అనే హక్కుతో
దేశ రక్షణ అనే బాధ్యతతో
మంచిని గెలిపించుకునేందుకు
నీతిని సంరక్షించుకొనేందుకు
ముందుకు రండి
ధనాశకు లొంగిపోయిన వారికి
ఉపదేశించండి
అప్పుడే ప్రజాస్వామ్యం నిలుస్తుంది
దేశ భవిత.. అదే...
మన భవిత బాగుపడుతుంది.

- పంతుల వెంకటేశ్వరరావు



ఓట్ల లెక్కింపు కేంద్రంలో పటిష్ట ఏర్పాట్లు

కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సాధారణ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రంలో పటిష్టవంతమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. స్థానిక కృష్ణ విశ్వవిద్యాలయంలో ఓట్ల లెక్కింపు కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్ల గురించి శుక్రవారం కలెక్టర్ వారి ఛాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పోలింగ్ అనంతరం ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుండి పోలైన ఓట్లతో కూడిన ఈవీఎంలు కౌంటింగ్ కేంద్రానికి తరలించి భద్రపరుచుటకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. పోలింగ్ అనంతరం అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవీఎంలు స్ట్రాంగ్ రూములలో భద్రపరచుటకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా వేరువేరు మార్గాలు ఏర్పాటు చేస్తూ అవసరమైన బార్కేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె.చంద్రశేఖరరావు, పంచాయతీరాజ్ ఎస్ఇ విజయకుమారి, డ్వామా పీడీ జివి సూర్యనారాయణ, ఆర్అండ్‌బి ఈఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలి

ఎన్నికలు సజావుగా నిష్పక్షపాతంగా జరిగేందుకు విజిలెన్స్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్‌లో తమ ఛాంబర్ లో ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు, జిల్లా ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీలతో సమావేశం నిర్వహించి ఇప్పటివరకు విజిలెన్స్ బందాలు తీసుకున్న చర్యలు సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావాన్ని గణనీయంగా తగ్గించి ఎన్నికలు సజావుగా పారదర్శకంగా



జరిగేందుకు విజిలెన్స్ బృందాలు తనిఖీలు విస్తృతం చేయాలన్నారు. మద్యం అక్రమ రవాణా, బెల్ట్ షాపులు అరికట్టుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ తేదీకి 48 గంటల ముందు డ్రైడేగా పాటిస్తూ షాపులు మూసి ఉంచాలని, మద్యం సరఫరా కూడా వారం ముందుగానే తగ్గించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిన్టెంట్ అవులయ్య, ఎన్నికల వ్యయ నోడల్ అధికారి కె భాస్కరరావు, కమిటీ సభ్యులు జడ్పీ సీఈఓ ఆనంద్ కుమార్, డిడి ట్రెజరీస్ ఎస్.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.